మనసులో మాట

KANCHARLA

# అమరావతి

| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
|---|---|---|
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

మంగళవారం 11 ఆగస్టు 2026 పేజీలు







# 'వెల్ఫేర్' టోకరా

" శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఒక ముఖ్య పట్టణం "నాయుడు పేట". చెన్నై వెంకటగిరి, నెల్లూరు, తిరుపతికి ముఖ్యమైన కూడలి నాయుడు పేట. స్వర్ణముఖి నదీ తీరాన్ని చెన్నై - కోల్ కత్తా జాతీయ రహదారి మీద చెన్నై - నెల్లూరు మధ్య నాయుడు పేట మండలం తుమ్మర్రు విలేజ్ ఉన్నది. నూతన రాష్ట్ర ఆవిర్భావంలో భాగంగా ఈ ప్రాంతంలోని మెగా మల్టీ ప్రాడక్ట్ సెజ్ కు ఎన్నో ఇండస్ట్రీస్ రాబోతున్నాయి. నాయుడు పేటకు హౌసింగ్ డిమాండ్ అవసరమవుతుందని చెప్పడానికి ఎంతో కాలం పట్టదు.

## నెల్లూరు జిల్లా నాయుడుపేటలో నయా నయవంచన

- భూమిపై పెట్టిన పెట్టుబడి కొద్దికాలంలోనే పదింతల ఆనందం ఇస్తుందని నమ్మకద్రోహం
- హైవే కు, రైల్వే ట్రాక్ కు ఆనుకుని వెలసిన టౌన్ షిప్
- 100% క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్ అంటూ ప్లాట్స్ అడ్డదారిలో అమ్మకం
- అటకెక్కిన అనుమతులు.. కానరాని బఫర్ జోన్లు
- అభివృద్ధికి నోచుకోని లే అవుట్.. కానరాని కనీస సౌకర్యాలు
- ఖాతాదారులకు బలవంతాన ప్లాటులు అమ్మకం
- న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఏజెంట్లు, ఖాతాదారులు వేడుకోలు

**(నెల్లూరు - మనసులో మాట)**

గ్లాస్, ఎలక్ట్రికల్, స్టీల్, టైర్, లెదర్ ఇంకా మరెన్నో ఇండస్ట్రీస్ నాయుడుపేట ఎస్ఇజెడ్ కు రానున్నాయి. రాష్ట్ర అభివృద్ధి అంతర్జాతీయ స్థాయిని దాటుతుంది. రోజురోజుకూ పెరిగే భూమి విలువతో మీరు భూమిపై పెట్టిన పెట్టుబడి పదింతలు ఆనందాన్ని ఇస్తుంది. హైవేను ఆనుకుని వెల్ఫేర్ టౌన్ షిప్ నాయుడుపేటలో వెలసింది. నేడే మీ ప్లాటును బుక్ చేసుకోండి. వెల్ఫేర్ టౌన్ షిప్ కు అతి దగ్గరగా మార్కెట్, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ ఉన్నాయి. 40 నిమిషాల్లో తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కు చేరుకోవచ్చు. 2 గంటల్లో మెట్రో సిటీ చెన్నెకు, 30 నిమిషాల్లో శ్రీకాళహస్తి దేవాలయానికి వెళ్లవచ్చు. 45 కి.మీ. కృష్ణపట్నం పోర్ట్, 30 కి.మీ.లలో గూడూరు రైల్వే స్టేషన్ ఉన్నాయి. డి.టి.పి.సి. నామ్స్ ప్రకారం లే అవుట్ నిర్మాణం, 40 33 అడుగుల అంతర్గత రోడ్, విద్యుత్ లైన్లు, లే అవుట్ చుట్టూ ఫెన్సింగ్, ఆకర్షణీయమైన ట్రీ గార్డ్స్, ఎవెన్యూ ప్లానిటేషన్, పూర్తి వాస్తు తక్షణ నివాసానికి

..మిగతా 16లో



# ప్రతి నెల 9న పౌష్టికాహార యజ్ఞం

- గర్భిణులకు స్వయంగా భోజనం వడ్డించిన పల్నాడు కలెక్టర్ కృతికా శుక్ల

**నరసరావుపేట ఆగస్టు 10 (మనసులో మాట):**

నరసరావుపేట ఏరియా వైద్యశాలలో గర్భిణీ మహిళల కోసం చేపడుతున్న ఉచిత అన్నదాన కార్యక్రమం సమాజసేవకు నిదర్శనంగా నిలుస్తోంది. నాగసరపు సుబ్బరత్నం, నాగసరపు రామారావు జ్ఞాపకార్థం, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త కుటుంబ సభ్యులు మరియు శారదాంబ జ్యుయలర్స్ (నరసరావుపేట) సంయుక్త ఆధ్వర్యంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రతి నెల 9వ తేదీన ఎంతో పవిత్రంగా నిర్వహిస్తున్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ముఖ్య అతిథిగా హాజరై, అన్నదానాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఆస్పత్రికి వచ్చిన గర్భిణులకు కలెక్టర్ స్వయంగా భోజనాలు వడ్డించి వారి పట్ల తమకున్న పరామర్శను చాటుకున్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త

..మిగతా 2లో

# నేడే నరసరావుపేటలో 'తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాల ప్రారంభం

## వాహనాలను ప్రారంభించనున్న మంత్రి సత్యకుమార్






# ప్రతి నెల 9న పౌష్టికాహార యజ్ఞం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీన ప్రభుత్వ వైద్య పరీక్షల కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వందలాది మంది గర్భిణీ మహిళలకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందించడం తమకు లభించిన గొప్ప అవకాశమని, ఎంతో తృప్తిని ఇస్తోందని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల సహకారంతో ఈ సత్కార్యాన్ని నిరంతరాయంగా, మరెంతో అంకితభావంతో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నాగసరపు కుటుంబీకులు చూపుతున్న ఈ విశాల హృదయానికి, వారి ఉదారతకు పలువురు హాస్పిటల్ సిబ్బంది, రోగుల బంధువులు నీరాజనాలు పలికారు. కలెక్టర్ కృతికా శుక్ల మాట్లాడుతూ ప్రతి నెల వందలాది మంది గర్భిణులు వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి వస్తారని, వారందరికీ ఎంతో ఆప్యాయతతో ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తున్న సుబ్బరాయగుప్త ని వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో ఇలాంటి ఉదార మనస్కులు ముందుకు రావడం ఎంతో ఆదర్శదాయకమని కొనియాడారు.ఇదే సందర్భంగా ఆస్పత్రి అభివృద్ధి పనులపై సమీక్షిస్తూ, నూతనంగా అందుబాటులోకి తెచ్చిన మోడరన్ ఎం సి హెచ్ బ్లాక్ ద్వారా గర్భిణులకు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు.అలాగే త్వరలోనే పూర్తి కాబోతున్న ఎమర్జెన్సీ బ్లాక్ అభివృద్ధి పనుల వివరాలను వెల్లడిస్తూ, ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలను మరింత చేరవ చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, నాగారపు కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# చేనేతల అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

- **ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**

**చీరాల ఆగస్టు 10( మనసులో మాట)**

చేనేత కుటుంబాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. 'నేతన్న సేవలో' కార్యక్రమంలో భాగంగా ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం పట్ల ఈపురుపాలెం గ్రామంలోని నేతన్నలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈపురుపాలెం పంచాయతీ కార్యాలయం సెంటర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నేతన్నలు సైతం పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "చేనేత కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని వారి కుటుంబాలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు చీరాల నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు. నేతన్నల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం వారి జీవితాల్లో భరోసా నింపుతోంది. రూ.25 వేల ఆర్థిక సహాయం చేనేత కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రానున్న రోజుల్లో కూడా నేతన్నల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుంది" అని అన్నారు."చేనేత రంగం మన రాష్ట్రానికి గర్వకారణం. నేతన్నల కష్టం, నైపుణ్యం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి నేతన్నల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు చేనేత రంగానికి పునరుజ్జీవం తీసుకొస్తున్నాయి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు విన్నకోట నరసింహారావును నాయకులు ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈనాటి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, గుద్దంటి చంద్రమౌళి, గుర్రం వెంకటేశ్వర్లు, గంజి పురుషోత్తం, విన్నకోట జగదీష్, యర్రాకుల ప్రసాద్, అవ్వారు సాంబయ్య, బోయిన కేశవులు, ఆకురాతి ఏడుకొండలు, సంబారు రాఘవ, బూదాటి సాంబయ్య, మునగపాటి నాగరాజు, కర్నేటి శ్రీను, కొప్పు రంగారావు, కర్నేటి రవి, సయ్యద్ ముంతార్, సూరగాని బాలు, పడవల లలిత, ఆకురాతి సుజాత, నందం లావణ్య తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలి

**గుంటూరు, ఆగస్టు 10 (మనసులో మాట) :**

దేశ నిర్మాణంలో నేను (పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్) అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ (CM.Saikanth Varma) పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ థీమ్ తో కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, మండల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాలలో ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ పై ప్రతీ విద్యార్థికి అవగాహన కల్పించి బాధ్యత గల భావిభారత పౌరులుగా వారు స్వచ్ఛందంగా చేపట్టే కార్యక్రమాలపై వీడియోలు చేయాలని, తద్వారా వారిలో ఉత్సాహం స్ఫూర్తి కలుగుతుందన్నారు. విద్యాసంస్థలలో 15వ తేదీ వరకు నిర్వహించాలని అన్నారు. వీటిని యాష్ ట్యాగ్ లో అనే నేను (Ane Nenu), పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ (PartnersIn Nation Building), మై ఇండియా మై విషన్ (MyIndia My Vision), ఇండిపిండెన్స్ డే (Independence Day 2026) కు ట్యాగ్ చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పరిశ్రమలు, పర్యాటక రంగం, క్రీడలు, ఎస్.జి.ఎస్.డబ్ల్యూ, స్వయం సహాయక సంఘాలు, విబి జి రామ్ జి తదితర విభాగాలలో ఉన్న అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ వరకు విస్తృతంగా చేపట్టాలని అన్నారు.

**15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం**

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు వాడ వాడలా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగరాలని అన్నారు. . ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగురవేసి సెల్ఫీలు తీసి పంపించవచ్చని చెప్పారు. 14వ తేదీన మొక్కలు నాటాలని చెప్పారు. 14, 15 తేదీల్లో అన్ని ప్రధాన భవనాలను త్రివర్ణ కాంతులతో అలంకరించాలని అన్నారు. ప్రధాన కూడళ్లను సైతం విద్యుత్ కాంతులతో అలంకరించి స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తి రగిలించాలని ఉద్బోధించారు.
జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ పై విచారణ చేపట్టి ఓటరు నమోదు చేయాలని అన్నారు. ఇందుకు ముందుగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.




## పల్నాడు జిల్లాలో మద్దతు ధరకు ప్రత్తి కొనుగోళ్లకు ముందస్తు ఏర్పాట్లు

- **జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం**

**నరసరావుపేట ఆగస్టు 10 (మనసులో మాట)::**

పల్నాడు జిల్లాలో 202627 సంవత్సరానికి సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కనీస మద్దతు ధరకు ప్రత్తిని కొనుగోలు చేసేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం నరసరావుపేట కలెక్టరేట్ లోని వి.సి.హాల్ నందు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. గత కొనుగోలు సీజన్‌లో ఇపంట నమోదు, సి.యం.యాప్, కపాస్ కిసాన్ మొబైల్ అప్లికేషన్‌లు మరియు జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులు ఎదుర్కొన్న సాంకేతిక, ఇతర సమస్యలను ఈ సందర్భంగా క్షుణ్ణంగా చర్చించారు. ఈ ఏడాది రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రత్తి కొనుగోలు ప్రక్రియను అత్యంత సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఫైర్ అధికారి, జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి, సి.సి.ఐ. బయ్యర్లు, వివిధ మార్కెట్ కమిటీల కార్యదర్శులు, రైతు సంఘాల నాయకులు మరియు జిన్నింగ్ మిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులకు చట్టసభలలో అవకాశం కల్పించాలి

**చిలకలూరిపేట ఆగస్టు 10 మనసులో మాట**

స్వాతంత్ర సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ నాయీ బ్రాహ్మణులను ఓట్లు వేసే యంత్రాలుగనే వినియోగించుకుంటున్నారు తప్ప చట్టసభలలో అవకాశాలు కల్పించిన దాఖలాలు లేవని ఆంధ్ర ప్రదేశ్ లో శాసనమండలి స్థానాలు ఖాళీ అవుతున్న దృష్ట్యా రాజకీయ వ్యవస్థకు గుర్తైన నాయీబ్రాహ్మణులకు చట్టసభలలో అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు నేడు ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ పాలనలో పద్మశాలి వడ్డెర తదితర బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎక్కువ సామాజిక వర్గానికి రెండు ఎమ్మెల్సీలు ఇవ్వడం జరిగిందని నాయి బ్రాహ్మణులకు మాత్రం ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి కూడా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి మొండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నాయీ బ్రాహ్మణులు అసెంబ్లీ మెట్లు కూడా ఎక్కలేని స్థితిలో ఉన్నారని నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన సమస్యలు అనేకం పేరుకుపోయి ఉన్నాయని చట్టసభలలో వీరి సమస్యలను లేవనెత్తటానికి నాయీబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ కేటాయించి రాజకీయ ప్రాతినిత్యం కల్పించాలని నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఆదాయం లేని రోజుల్లో ఈ సమాజానికి క్షవర సేవలు అందిస్తే నేడు కార్పొరేట్ శక్తులు సెలూన్ రంగంలో వచ్చి నాయీ బ్రాహ్మణ వృత్తిదారుల కడుపులో కొడుతున్నారని కార్పొరేట్ శక్తులు రంగంలోకి రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బార్బర్ షాపులకు వాయిద్య కళాకారులకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయీబ్రాహ్మణ మీద హత్యలు దాడులు అత్యాచార యత్నాలు అధికమవుతున్న దృష్ట్యా నాయి బ్రాహ్మణులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు.

# అంగన్వాడీలకు బిఎల్ఓ డ్యూటీ లో నుండి మినహాయింపు ఇవ్వాలి

**రేపల్లె ఆగస్టు10మనసులోమాట**



ఐసిడిఎస్ సేవలకు ఆటంకం ఏర్పడకుండా నిజాంపట్నం మండలంలో అంగన్వాడీ కార్యకర్తలకు కేటాయించిన బిఎల్ఓ డ్యూటీలు నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఆర్డిఓ కి వినతిపత్రం...ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్సిఐటియు రేపల్లెలో గ్రీవెన్స్ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రేపల్లె, పలపట్ల ప్రాజెక్ట్ కమిటీలుగా ఆర్డీవో బి.శ్రీదేవి ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ మాట్లాడుతూ* అంగన్వాడీ కార్యకర్తలుగా ఉన్న మమ్మల్ని బిఎల్ఓలుగా కేటాయించడం ద్వారా, అంగన్వాడీ కార్యకర్తగా చేయవలసిన ఐసిడిఎస్ ప్రాథమిక సేవలకు ఆటంకం కలుగుతుంది,సమగ్ర శిశు అభివృద్ధి సేవలు పథకం కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలలో ఒకటి,ఇది కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకంగా,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతోంది,అంగన్వాడీ కార్యకర్తలుగా ఉన్న మాకు ప్రభుత్వం నెలవారీ గౌరవవేతనం మాత్రమే చెల్లిస్తుంది,మాకు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,సెమీ గవర్నమెంట్ ఉద్యోగుల హోదా లేదు,అంగన్వాడీ కేంద్రాలును సా4.00గంటల వరకు చెప్పాలి నడపాలి,ఆ తరువాత కోడా అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలు మరియు తల్లులసంరక్షణ,కౌన్సెలింగ్ కోసం ఇంటింటికీ వెళ్లి సేవలు అందించాల్సి ఉంటుంది,ఈ నేపథ్యంలో బిఎల్ఓ డ్యూటీలు చేయలేము,అంగన్వాడీ కార్యకర్తలు నిర్దేశిత విధులు మరియు బాధ్యతలకు సంబంధం లేని ఇతర పనులకి అప్పగించరాదు అని స్త్రీ మరియు శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ డైరెక్టర్ కార్యాలయం వారు 16/8/2025 అని జిల్లా కలెక్టర్స్ మరియు ఇతర అధికారాలుకు ఇచ్చిన ఆదేశాలను మరియు రోజువారి అంగన్వాడీ కార్యకర్తగా ప్రస్తుతం అనేక యాప్స్ ద్వారా ఉన్న పని ఒత్తిడినీ పరిగణలోకి తీసుకొని నిజాంపట్నం మండలం పరిధిలో బిఎల్ఓ డ్యూటీలు మినహాయింపు ఇవ్వాలని, అదేవిధంగా రేపల్లె,నిజాంపట్నం మండలాల పరిధిలో ప్రస్తుతం అంగన్వాడీ కార్యకర్తలుగా ఉండి పని చేస్తున్న సామాజిక పెన్షన్ బాధ్యతలను కూడా భవిష్యత్తులో ఇతర ప్రభుత్వ అధికారులకు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్,గౌరవ అధ్యక్షులుసిహెచ్.మణిలాల్,రేపల్లె ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కే.రత్నకుమారి,పల్లపట్ల ప్రాజెక్ట్ అధ్యక్షులు వై.మేరీమణి, ఇతర నాయకులుఎన్.కృష్ణకుమారి,డి.జ్యోతి,భవాని,నాగదేవత, విజయలక్ష్మి,ధనలక్ష్మి,శ్రీతని ,రమణ తదితరులు పాల్గొన్నారు.

# నాగశీను వ్యాఖ్యలపై వైసీపీ యాదవ నాయకుల అభ్యంతరం

**వినుకొండ --ఆగస్టు 10, (మనసులో మాట )**



వినుకొండ జనసేన పార్టీ నాయకుడు నాగ శ్రీను రాయల్ చేస్తున్నా వ్యక్తిగత విమర్శలు, కులాల మధ్య చిచ్చు పెట్టే వ్యాఖ్యలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ యాదవ సంఘం నేతలు హితవు పలికారు. సోమవారం వినుకొండ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మట్టి రాజయ్య మరియు బొల్లాపల్లి మండల గ్రీవెన్స్ విభాగ అధ్యక్షులు గాలం గోవిందరాజులు మాట్లాడుతూ... జనసేన నాయకుడు నాగశీను రాయల్ ఇటీవల వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి తప్ప వ్యక్తిగత విమర్శలు, అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు అన్నారు. వినుకొండలో కాపు, యాదవ, బీసీ వర్గాల నాయకులు సోదరభావంతో కలిసి ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం వర్గాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు సహించరని హెచ్చరించారు. జనసేన నాయకుడు నాగశీను రాయల్ బెట్టింగ్‌లకు సంబంధించి ఆయనపై వస్తున్న ఆరోపణలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. ఆధారాలు లేకుండా ఎవరిపైనా ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని, ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విమర్శలకు సమాధానం రాజకీయంగానే ఉంటుంది.. వ్యక్తిగత విమర్శిస్తే వైఎస్సార్‌సీపీ నాయకులు తగిన రీతిలో స్పందిస్తారని స్పష్టం చేశారు.

మీడియా సమావేశంలో ఈపూరు మండల అధ్యక్షులు కొండవర్జు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి తలారి ఆంజనేయులు, బొల్లాపల్లి సీనియర్ నాయకులు నీలబోయిన మన్నయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వంటేరు ఆంజనేయులు, గోవిందరాజులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల జోలికి వెళితే జీవితాలు చిన్నా భిన్నం

**రేపల్లె ఆగస్టు10మనసులోమాట**

యువత మాదకద్రవ్యాలు జోలికి వెళితే జీవితాలు చిన్నా బిన్ను అవుతాయని రేపల్లె డిఎస్పి అబ్దుల్ అజీజ్ అన్నారు సోమవారం స్థానిక ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితులతో సరదాగా మారకద్రవ్యం ఒకసారి తీసుకుంటే అదే అలవాటుగా మారి వాటికి బానిసలు అవ్వడం ఖాయమన్నారు దీని కారణంగా జీవితాలు చిన్నా భిన్నంతోపాటు దొంగతనాలు కూడా అలవాటు పడే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజల నుండి కుటుంబ సభ్యుల నుండి చీదరింపులు తప్పని అన్నారు. మరి ముఖ్యంగా గతంలో చదువుకుంటే సంస్కారం వస్తుందని అనేవారని ఇప్పుడు సంస్కారం ఉన్నవారికి చదువు వస్తుందని చెప్పారు విద్యార్థులు మంచి సంస్కారంతో విద్యనభ్యసించి ఉన్నత చదువులు చదువుకుని కన్న తల్లిదండ్రులకు కుటుంబానికి సమాజానికి విద్య నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు మాజీ ఉపాధ్యాయులు కోడె గౌరీ శంకర్ మాట్లాడుతూ విద్యుత్ తో పాటు వినయ విధేయతల సంపాదించుకోవాలని అంతేగాని మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు మద్యానికి బానిసలు ఎందరో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనివలన సమాజం చిన్నాభిన్నమవుతుందని తెలియజేశారు మత్తు పదార్థాలకు విద్యార్థులు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని అన్నారు ఇటీవల మద్యం మత్తులో కారు నడుపుతూ ఇద్దరు వ్యక్తులు ఓ మెడికల్ విద్యార్థిని ఢీకొనడంతో సమయ మృతి చెందిందని ఇది కేవలం మద్యం వల్లనే జరిగిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు విద్యార్థులు దయచేసి మత్తు పదార్థాల జోలికి వెళ్ళరాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎందుకు నమోదు చేయరు?

**యడ్లపాడు ఆగస్టు 10 మనసులో మాట**



మండలం లోని కారుచోల గ్రామానికి చెందిన ఎరుకల సామాజిక వర్గానికి చెందిన మేడా అంజమ్మ అనే వృద్ధురాలి భూమిని ఆక్రమించి, కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయక పోవడంపై యడ్లపాడు ఎస్ఐ తీరును ఎంఆర్పీఎస్ నేతలు తీవ్రంగా ఎండగట్టారు. అంజమ్మకు చెందిన ఎకరా 70 సెంట్ల పట్టా భూమిలోజెట్టి శ్రీనివాసరావు అనే వ్యక్తి సుమారు 20 సెంట్ల భూమిని అక్రమంగా దున్నుకుంటున్నాడు. మా భూమిని ఎందుకు ఆక్రమించావని ప్రశ్నించిన బాధితులను శ్రీనివాసరావు కులం పేరుతో తీవ్రంగా దూషించి, అవమానించాడు. దీనిపై ఫిర్యాదు చేస్తే.. న్యాయం చేయాల్సిన పోలీసు "ఒక ఎస్సీ, ఎస్టీ వ్యక్తిని కులం పేరుతో అవమానిస్తే అట్రాసిటీ చట్టం వర్తిస్తుందో లేదో ఎడ్లపాడు ఎస్ఐ కి తెలియదా?" అని ఘాటుగా ప్రశ్నించారు. బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, స్టేషన్ బెయిల్ వచ్చే సాధారణ సెక్షన్లతో కేసు నమోదు చేసి ఎస్ఐ చేతులు దులుపుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎఫ్ఐఆర్ (FIR) ను మార్చి, నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు బాధితులకు అండగా పోరాడుతామని పోలీసులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు జమ్మలమూడి విజయ మాదిగ మాల మహానాడు జిల్లా నాయకులు సంగుల చిన్నోడు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్ ఆక్సిడెంట్లో మృత్యువుతో పోరాడి యువకుడు దుర్మరణం

**చిలకలూరిపేట ఆగస్టు 10 మనసులోమాట**



పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఉన్న 'రుచి దాబా' వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. మద్యం మత్తు, అతివేగం కలిసి ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. ఈ దుర్ఘటనలో గంగన్నపాలెం గ్రామానికి చెందిన 'గోపి' అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు.ప్రమాదం జరిగిన తీరు చూస్తే ఎవరికైనా గుండెలు పిండేసినట్లు అవుతుంది. అతివేగంతో అదుపుతప్పిన ద్విచక్ర వాహనం గాలిలో ఫ్రంట్ ఫ్లిప్ చేస్తూ కిందకు పడిపోయింది. ఈ భయానక ఘటనలో గోపి నడుము భాగం అక్కడికక్కడే విరిగిపోయి, వెన్నెముకకు తీవ్రమైన డ్యామేజ్ జరిగింది. కాలి తొడ భాగం ఛిద్రమై ఎముక బయటకు రావడం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతోంది. గాలిలో పల్టీలు కొడుతూ నేరుగా తల నేలకేసి కొట్టుకోవడంతో బ్రెయిన్‌కు కోలుకోలేని నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు అప్రమత్తమై క్షణాల్లో స్పందించారు. రక్తపు మడుగులో ప్రాణాపాయ స్థితిలో ఉన్న గోపిని హుటాహుటిన చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి పూర్తిగా విషమించడంతో వైద్యుల సూచన మేరకు వెంటనే మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి మార్చారు. మృత్యువుతో పోరాడిన ఆ యువకుడు తీవ్ర రక్తస్రావం మరియు ఇంటర్నల్ ఇంజురీస్ కారణంగా చివరకు ప్రాణాలు వదిలాడు.గోపి మరణవార్త తెలియగానే గంగన్నపాలెం గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలోని గుడి సమీపంలో ఉన్న అతని నివాస ప్రాంతంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. చేతికొచ్చిన కొడుకు విగతజీవిగా మారడంతో, ఆ తల్లిదండ్రుల రోదనలు అక్కడున్న వారందరికీ కంటతడి పెట్టిస్తున్నాయి.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **ఆర్డిఓ కి వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు**

**చీరాల ఆగస్టు 10 (మనసులో మాట)**



చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిజెపి నాయకులు ఆర్డీవో కి వినతిపత్రం సమర్పించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో నరసింహారావుని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. చేనేత సహకార సంఘాల్లో పారదర్శకత, నేతన్నలకు శాశ్వత మార్కెట్ కల్పించడమే లక్ష్యంగా జనతా వారధి నాయకులు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ తాడివలస దేవరాజు , కాకుమాను సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన చేనేత శాఖ అధికారులు, ఏపీ సి ఓ ప్రతినిధులు, సహకార సంఘాల సభ్యులు, నిజమైన నేతన్నలు, చేనేత నిపుణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, అమలు గడువును ప్రకటించాలని కోరారు. నేతన్నకు శాశ్వత మార్కెట్ కావాలి - మగ్గానికి గౌరవం కావాలి - ఉత్పత్తికి సరైన ధర కావాలి - నేతన్నకు స్థిరమైన ఆదాయం రావాలి అని నాయకులు పేర్కొన్నారు. చేనేత రంగ అభివృద్ధికి కీలక డిమాండ్లు చేనేత సహకార సంఘాల్లో పారదర్శకత, ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు నిర్వహించి నిజమైన నేతన్నలకు ప్రాతినిధ్యం కల్పించాలని, నకిలీ సభ్యత్వాలను తొలగించి, నేతన్నలకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరడం జరిగింది. మగ్గం వద్దే నేరుగా కొనుగోళ్లు చేపట్టి, చెల్లింపులను నేతన్నల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేయాలి. ప్రతి జిల్లాలో మగ్గం బజార్, చేనేత సహాయ కేంద్రాలు, క్లస్టర్లు ఏర్పాటు చేసి మార్కెటింగ్, డిజిటల్ విక్రయాలకు ప్రోత్సాహం కల్పించాలన్నారు. అర్హులైన ప్రతి నేతన్నకు అందించే ₹25,000 ఆర్థిక సహాయం మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శకంగా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. ఈనాటి కార్యక్రమంలో తాడివలస దేవరాజు , దామిశెట్టి శ్రీనివాస్ గుప్తా, పోతుల ప్రకాష్ , క్షత్రియ సుహాసిని, తడవర్తి చంద్ర, దోమ భార్గవ్ రెడ్డి, కాకుమాను సుబ్బారావు, బల్ల తేజ గణపతి వర్మ తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి లో చేరిక

**రేపల్లె ఆగస్టు10మనసులోమాట**

రేపల్లె మండల జనసేన పార్టీ అధ్యక్షులు సు జన బాబు ఆ పార్టీని వీడి సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త పీఠ మోహన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటం ఖాయమని ఆయన అన్నారు రేపల్లె నియోజకవర్గం నల్లూరిపాలెం పంచాయతీ రేపల్లె మండలం జనసేన పార్టీ అధ్యక్షులు సుజన్ బాబు ఆర్ టీ ఐ నియోజకవర్గ అధ్యక్షురాలు చందోలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పిటా మోహన్ సమక్షంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమం లో రేపల్లె టౌన్ కన్వినర్ శేషగిరిరావు , రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిమాట బాలాజీ , ఎస్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సజ్జా పద్మావతి పాల్గొన్నారు.

# రాష్ట్ర విజిలెన్స్ కమిటీ లక్ష్యాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

- **నాణ్యమైన ఆహార భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి: పెమ్మసాని**

**గుంటూరు ఆగస్టు 10 మనసులో మాట :**



రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యునిగా నియమితులైన కొండూరు కిషోర్ కుమార్ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండూరు కిషోర్ కుమార్‌కు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. రాష్ట్ర విజిలెన్స్ కమిటీ లక్ష్యాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహార భద్రత కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. జాతీయ ఆహార భద్రత చట్టం అమలు, సంక్షేమ పథకాల అర్హులకు వర్తింపు, రేషన్ సరుకుల పంపిణీ తదితర అంశాలను పర్యవేక్షిస్తానని చెప్పారు. అలాగే ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అందించే పౌష్టికాహారం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన (PMMVY), ఏపీ లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు-2018 అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని కిషోర్ కుమార్ పేర్కొన్నారు.

# డీఎస్సీ అంటే అర్థం తెలియని వారు డీఎస్సీ కొరకు నిరాహార దీక్షలా?....

- **బొలినేడి శ్రీనివాసరావు.**

**కారంపూడి, ఆగస్టు 10, ( పల్నాడు జిల్లా ) మనసులో మాట :**

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీల మేరకు మెగా డీఎస్సీని నిర్వహించి 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందిందని కారంపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొలినీడి దుర్గా శ్రీనివాసరావు సోమవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. 16,000 మంది నిరుద్యోగులు ప్రభుత్వ జంబ్లింగ్ విధానంలో నిర్వహించిన మెగా డీఎస్సీలోను, టెట్ లోను,తమ సత్తాను చాటుకుని ఉపాధ్యాయులుగా నియమితులై, గత విద్యా సంవత్సరంలో తమ సత్తాను విద్యార్థుల ద్వారా రాష్ట్రానికి తెలియజేశారని శ్రీనివాస రావు అన్నారు. అలాంటి టీచర్స్ ను సెలెక్ట్ చేసిన మెగా డీఎస్సీ ని దగాడిఎస్సి అని పదేపదే బజారుల వెంట తిరుగుతూ మాట్లాడుతుంటే మా ఆత్మాభిమానం దెబ్బతింటుందని, నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలోకి దిగిన డీఎస్సీ లో ర్యాంకు పొందిన వారు స్వయంగా కర్నూల్ కొండారెడ్డి బురుజు నెక్కి,, మాకు రాజకీయాలతో పనిలేదని మేము ప్రభుత్వ ఉపాధ్యాయులమని, మమ్మలను రాజకీయాలలోకి లాగావద్దని వైయస్సార్సీపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి మరియు ఆ పార్టీ నాయకులకు హెచ్చరికలు జారీ చేసినా, ఇంకా బుద్ధి లేకుండా మెగా డీఎస్సీ కాదు దగా డిఎస్సి అంటూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ, డీఎస్సీ రాసిన వారు కాకుండా ప్రభుత్వం ద్వారా పెన్షన్లు పొందుతున్న వృద్ధ విద్యార్థులు రోడ్లమీదకు రావటం హాస్యాస్పదంగా ఉందని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు మెగా డిఎస్సి నిర్వహించి నిరుద్యోగ యువత తలరాత మారుస్తానని ప్రగాల్పాలు పలికిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తమ ఐదు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేని అసమర్ధతతో కూడిన పరిపాలన సాగించి, ఇప్పుడు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల మంది ఉపాధ్యాయులను నియమించి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తమ ప్రభుత్వ పాలన ఎలా ఉంటుందో నిరుద్యోగ యువతకు చూపించారని శ్రీనివాసరావు అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని తప్పుడు ప్రచారాలను మానివేయాలని శ్రీనివాసరావు హితవు పలికారు.

# 13న సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం

**గుంటూరు, ఆగస్టు 10 (మనసులో మాట) :**

సీడ్ యాక్సెస్ రోడ్, స్టీల్ బ్రిడ్జిలను ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ మేరకు సోమవారం పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ (CM.Saikanth Varma) లతో కలిసి అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి పరిశీలించారు.
స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు అనంతరం అచ్చట ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం శాసన సభ్యుల నివాస గృహ సముదాయాలను ముఖ్యమంత్రి పరిశీలిస్తారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి, జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అధికారులకు సూచించారు. బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు కూర్చునేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ కొల్లాబత్తుల కార్తీక్, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి. రంగా రావు, పాల్గొన్నారు.

# కృష్ణనదిలో గల్లంతు అయినా చోడపల్లి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శ

- **మాజీ శాసనసభ్యులు వైసీపి పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి**

**విజయపురిసౌత్, ఆగస్టు 10, (మనుసులోమాట ):**





మాచర్ల మండలం విజయపురి సౌత్ గ్రామం లోని సాగరక్యాంప్ మత్యాకారుల కాలనీలో విషాదం చోటుచేసుకుంది. కృష్ణ నదిలో గల్లంతు అయి మృత్యువాతపడిన చోడపల్లి ప్రసాద్(25) తండ్రి (చోడపల్లి భూలోక )కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు వైసీపి పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి ఇంటివేళ్ళీ పరామర్శించారు, మత్యాకారుల కాలనీలో వైఎస్ఆర్సీపి పార్టీలో కీలక నేతగా ప్రసాద్ తండ్రి చోడపల్లి భూలోక కన్నీటి పర్యతం అవగా ఓదార్చి ధైర్యం చెప్పారు.పిన్నెల్లి వెంటా పెదకూరపాడు నియోజకవర్గం పరశిలకుడు యెనుముల మురళీధర్ రెడ్డి ఉన్నారు. వివరాలు లోకి వెళ్తే ఆగస్టు 9న చౌడపల్లి ప్రసాద్ చేపలవేటకి కృష్ణా నదిలోకి బోట్ తీసుకొని వెళ్లటం జరిగింది. నదికొండ సమీపంలో పకృతి అవసరల నిమిత్తం బోట్ ఒడ్డున కట్టి తాను వెళ్లగా బోట్ తాడు ఊడి కొట్టుకుపోతున్న తరుణంలో బోట్ పట్టుకొందాము అని నదిలోకి దూకి ఈదుతుండగా నదిలోకి చాలాదూరం వెళ్ళాడు అయినా బోట్ అందలేదు ప్రసాద్ నదిలోకి అంత దూరం పోవటం వలన అప్పటికే అలసిపోయి ఓపిక లేక ఈద లేక మునిగి పోయాడు. నదిలో గల్లంతు అయినా ప్రసాదును వెతుకుటకు వాళ్ళ కుటుంబ సభ్యులు తోపాటు సుమారుగా 200మంది మత్యాకారులు 2రోజులపాటు గాలింపు చర్యలు చెప్పటారు. ఆగస్టు 10 తారీకు తెల్లవారుజామున ప్రసాద్ పార్ధివాదేహం తెలుతూ పైకివచ్చింది.పార్ధివాదేహాన్ని చుసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపించారు.పార్ధివాదేహాన్ని విజయపురిసౌత్ సాగరక్యాంప్ లోని తన స్వగృహంకు తీసుకువచ్చి ఖననం చేశారు.ఈ కార్యక్రమంలో పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి వెంటా వై.ఎస్.ఆర్సీ.పి జిల్లా నాయకులు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, డి. శ్రీనివాసరెడ్డి. పోతిరెడ్డి కోటిరెడ్డి, వైసీపీ యూత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు, బూడిద సైదులు, విజయపురిసౌత్ టౌన్ అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, నాయకులు సంతవరపు లక్ష్మీనారాయణ, మట్టపల్లి బ్రహ్మం, అరంపల్లి సునీల్ కుమార్, ఎండీ. ఇస్మాయిల్, బిర్నిది రమేష్,నారి,కారే ముసలయ్య ఎమ్.పురిజాగ్నధ్, మల్లి శ్రీను, దుర్గారావు, అప్పలరాజు, గంగరాజు,ఇ. సత్యనారాయణ ఎస్. మురళి కృష్ణా, శ్రీకాంత్,మణికంఠ, జుబెర్,సిద్ధూ, నాయకులు కార్యకర్తలు సానుభూతి పరులు పాల్గొన్నారు.

# పెదనందిపాడులో నీటి కోసం మహిళల ఆందోళన

**పెదనందిపాడు ఆగస్టు 10 (మనసులో మాట)**



మండల కేంద్రమైన పెదనందిపాడులో వాడుక నీటి సమస్యపై పెదనందిపాడు గ్రామ మహిళలు సోమవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పెదనందిపాడు ఎంపీడీవో ఆఫీసుకు ర్యాలీగా వెళ్లి వాడుక నీటి సమస్యపై తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామంలోని చెరువు అడుగంటిపోయి పంపులలో వదిలే నీరు దుర్వాసన, పచ్చని రంగుతో వస్తున్నాయని చెప్పారు. ఈ నీటి వల్ల చర్మవ్యాధులు వస్తున్నాయని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. మహిళలు ఎంపీడీవో జి లక్ష్మీదేవి తో నీటి సమస్యపై వివరిస్తూ ఉండగా వారి మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఈ సమస్యపై ఎంపీడీవో లక్ష్మీదేవి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా చెరువులో నీరు చివరికి వచ్చినప్పుడు నీరు దుర్వాసన వస్తున్నాయని, నీటి సమస్యపై పై అధికారులకు నివేదిక ఇచ్చామని, చెరువు రెండు భాగాలుగా ఉందని వారి ఆదేశాల ప్రకారం, చెరువులో ఒక భాగాన్ని ఎండబెట్టడం జరిగిందని ఈ చెరువును శుభ్రపరిచి 20వ తారీకు లోగా సాగర్ జలాలు వస్తాయని వాటితో చెరువును నింపు గ్రామ ప్రజలకు పంపులు ద్వారా స్వచ్ఛమైన నీరును అందించాలని లక్ష్యంతో ఉన్నామని వివరించారు. ఈ నీటిపై సమస్య ప్రతి ఏడాది వేసవిలో చెరువులో నీరు అడుగంటి నప్పుడు వస్తుందని. ఇలా రాకుండా ఉండటానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు చెరువును శుభ్రపరచడానికి తమకు అవకాశం ఉందని ఇందుకు గ్రామస్తులు సహకరించాలని పేర్కొన్నారు. నీటి సమస్యను ఎంపీడీవోకు వివరించిన వారిలో జిల్లా తెలుగు రైతు మోపర్తి చెంచయ్య. మువ్వా నవీన్. గ్రామ మహిళలు ఉన్నారు.

# పట్టాభిపురంలో సేవా కార్యక్రమాలతో మాతృమూర్తి జన్మదిన వేడుకలు

**గుంటూరు ఆగస్టు 10 మనసులో మాట::**



పట్టాభిపురంలో మానవత్వం, కుటుంబ విలువలు ప్రతిబింబించే విధంగా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్ తన మాతృమూర్తి తాడిశెట్టి వెంకటరమణమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలతో ఘనంగా జరిపించారు.

**చీరల పంపిణీ, అన్నదానం**

ఈ సందర్భంగా పట్టాభిపురంలో వృద్ధ మహిళలకు చీరల పంపిణీ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాలను మురళీమోహన్ స్వయంగా పర్యవేక్షిస్తూ విజయవంతంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.

**మాతృమూర్తికి ఘన సన్మానం**

జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఇ.వి.వి. యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మురళీమోహన్ తన తల్లిని ఘనంగా సన్మానించి, పాదాలకు నమస్కరించి గౌరవం తెలిపారు. మురళీమోహన్ వ్యాఖ్యలు ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ, మాతృమూర్తులే సమాజానికి మార్గదర్శకులని, వారు పిల్లలకు సంస్కారం, దేశభక్తి నేర్పి గొప్ప నాయకులను తీర్చిదిద్దుతారని అన్నారు. తన తల్లి వెంకటరమణమ్మ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రముఖుల అభిప్రాయాలుః వెచ్చా కృష్ణమూర్తిమాట్లాడుతూ, వెంకటరమణమ్మ ఇద్దరు రాజకీయ నాయకులను సమాజానికి అందించారని కొనియాడారు.





# వైసీపీ నిరసన ర్యాలీలో ఉద్రిక్తత

- సెక్షన్ 144 అమలు సాకుతో ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
- పోలీసులు ముందస్తు సమాచారం ఇవ్వలేదన్న వైసిపి శ్రేణులు
- భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు

**వినుకొండ, ఆగస్టు 10,, (మనసులో మాట):**

డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం వినుకొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ ఉద్రిక్తతకు దారి తీసింది. ర్యాలీ లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు వినుకొండ పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయానికి తరలి వచ్చారు. అయితే పట్టణ సీఐ ప్రభాకర్ రావు నేతృత్వంలో పోలీసులు ర్యాలీకి అనుమతి లేదని 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పడంతో వైసిపి వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా ర్యాలీని అడ్డుకోవడం సమంజసం కాదని వైసీపీ శ్రేణులు వాగ్వి వాదానికి దిగారు. పోలీసుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ వైసిపి కార్యకర్తలు నాయకులు ర్యాలీగా ముందుకు సాగారు. తొలుత వైసీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ లాయర్ స్ట్రీట్ లోకి వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. అయితే వైసీపీ కార్యకర్తలు అధికంగా ఉండడంతో అక్కడ పోలీసులు నియంత్రించలేకపోయారు. పోలీసులకు వైసీపీ నాయకులకు మధ్య తోపులాటలు జరిగాయి. దీంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడి నుండి మరి కొంత దూరం వెళ్ళాక పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, పోలీసులు తాము చేసే నిరసన కార్యక్రమాలపై పెట్టే ప్రత్యేక దృష్టి పట్టణంలో జరుగుతున్న హత్యలు, పట్టపగలే జరుగుతున్న దొంగతనాలు, మహిళల హత్యలు పై దృష్టి పెట్టాలన్నారు. ర్యాలీకి అనుమతి లేదని, ముందుగా నోటీసులు ఇవ్వకుండ ఇప్పుడు వచ్చి 144 సెక్షన్ పెట్టామని చెప్పడం ఏమిటని నిలదీశారు . చట్టాలంటే తమకు గౌరవం ఉందని, ప్రభుత్వం అన్యాయం చేసినా ప్రభుత్వానికి సహకరిస్తున్నామని చెప్పారు. నూజెండ్లలో వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహార దీక్ష సందర్భంగా పోలీసులు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమందిని వెంట తెచ్చుకొని గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించారని బొల్లా ఆరోపించారు. వైసీపీ వాళ్ళని రెచ్చగొట్టి ఏదో ఒక విధంగా కేసులు పెట్టాలన్న భావన పోలీసుల్లో కనిపించిందని బ్రహ్మనాయుడు అనుమానం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పిందన్నారు. మెగా డీఎస్సీ నిదగాడీఎస్సీ చేశారని చెప్పారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా లోకేష్ అనర్హులకు డీఎస్సీలో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. దీనివల్ల అర్హులైన ఎంతో మందికి అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా మోసిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలనుకుంటే వారి సొంత కంపెనీలో అవకాశం కల్పించాలే తప్ప ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు . డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలని బొల్లా డిమాండ్ చేశారు . ప్రభుత్వం తప్పు చేయనప్పుడు భయపడాల్సిన పరిస్థితి ఏముందన్నారు. ప్రభుత్వం తప్పు చేస్తే నిరసన తెలియజేసే బాధ్యత ప్రతిపక్షాలపై ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రూ.4.15 కోట్లతో ఆర్అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పొన్నూరు ఆగస్టు 10 (మనసులో మాట ):**

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. పొన్నూరు నియోజకవర్గంలోని చింతలపూడి నుంచి గోపాపురం-పెద్దపాలెం, కోతినేనిపాలెం వరకు గల GBC రహదారిలో కిలోమీటర్ 0/0 నుంచి 7/0 వరకు రహదారి అభివృద్ధి, తారు రోడ్డు పునర్నిర్మాణ పనులకు అడిషనల్ ప్లాన్‌లో రూ.4.15 కోట్ల నిధులు మంజూరయ్యాయి. చింతలపూడి గ్రామం వద్ద ఈ పనులకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి నిర్మాణ పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రవాణా సదుపాయాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత సమయంలో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కండేయ బాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





# సీఎం చంద్రబాబు తో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి

**చిలకలూరిపేట ఆగస్టు 10 మనసులోమాట**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం కలిదిండి మండలంలో జరిగిన కైకలూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీమంత్రి, శాసనసభ్యులు జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధినేత పార్టీ శ్రేణులందరితో ఎంతో ఆప్యాయంగా, ఆత్మీయతతో మాట్లాడిన తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుందనీ ప్రత్తిపాటి తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా నేనూ భాగస్వామిని కావడం ఎంతో సంతోషంగా అనిపించింది. అధినేత సమావేశానంతరం, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలు, తిరుగులేని అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ టీడీపీ అధినాయకత్వం చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమ విజయంతం, త్వరలో




జరగనున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, కూటమి పార్టీల సమన్వయం, పరస్పర సహకారంపై టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం జరిగిందనీ ప్రత్తిపాటి తెలిపారు.

## మద్యం మత్తులో అతివేగం.. యువకుల బైక్‌ను ఢీకొట్టి పరార్

**చిలకలూరిపేట ఆగస్టు 10 మనసులో మాట**

మద్యం మత్తులో అతివేగంగా వాహనం నడుపుతూ మరో బైక్‌ను ఢీకొట్టి ఆపకుండా పరారైన ఘటన చిలకలూరిపేటలో చోటుచేసుకుంది. పట్టణంలోని మదర్ థెరిసా కాలనీకి చెందిన యువకులు బైక్‌పై వెళ్తుండగా, ఎదురుగా మద్యం మత్తులో అతి వేగంగా వచ్చిన మరో బైక్ వారిని బలంగా ఢీకొట్టింది. ప్రమాదం అనంతరం నిందితుడు వాహనాన్ని ఆపకుండా అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం.ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రి వేళల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ప్రేమ,స్థలం పేరుతో
# లక్షల్లో మోసం

- బాధితుడి ఆవేదన.. స్పందనలో అదనపు ఎస్పీకి ఫిర్యాదు

**నరసరావుపేట, ఆగస్టు 10 (మనసులో మాట)::**




ప్రేమిస్తున్నానని నమ్మించి ఒక వ్యక్తి వద్ద నుంచి లక్షలాది రూపాయల నగదు, తులాల కొద్దీ బంగారం కాజేసి, ఆపై బెదిరింపులకు పాల్పడిన ఘటన పల్నాడు జిల్లాలో వెలుగుచూసింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం, జానపాడు గ్రామానికి చెందిన బాధితుడికి, వేల్పుల నరసింహారావు అనే విద్యుత్ శాఖలో లైన్‌మెన్ ఉద్యోగితో గత 9 ఏళ్లుగా ప్రేమ సంబంధం, సహజీవనం ఉంది. ఈ క్రమంలో నరసింహారావు తన భార్య కోసం బాధితుడి వద్ద ఉన్న సుమారు 6 నుంచి 7 తులాల బంగారం (నల్లపూసల తాడు, నానంతాడు తదితర నగల రూపంలో) చేయించుకున్నాడు. అంతేకాకుండా, స్థలం ఇప్పిస్తానని నమ్మబలికి విడతలవారీగా రూ. 8,40,000, రూ. 6,30,000, రూ. 2,40,000 చొప్పున మొత్తం రూ. 17,10,000 నగదును తీసుకున్నాడు. తీసుకున్న డబ్బులు, బంగారం తిరిగి ఇవ్వాలని కోరగా "నీ దగ్గర ఎలాంటి ఆధారాలు లేవు, నీకు నాకు ఏ సంబంధం లేదు" అని నరసింహారావు ముఖం చాటేసి మోసానికి పాల్పడ్డాడు. ఈనెల 9వ తేదీన తనపై భౌతిక దాడి చేసి, పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని తీవ్రంగా బెదిరించినట్లు బాధితుడు వాపోయాడు. గత నెల జులై 14న పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక పోలీసులు సరైన స్పందన చూపలేదని బాధితుడు ఆరోపించాడు.దీంతో దిక్కుతోచని స్థితిలో సోమవారం పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ని కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం సమర్పించాడు. తన ఇంట్లో అనారోగ్యంతో ఉన్న అన్న, వృద్ధుడైన తండ్రి ఉన్నారని, మోసపోయిన తమ కుటుంబానికి న్యాయం చేసి, నిందితుడి నుంచి తమ నగదు, బంగారం ఇప్పించాలని జిల్లా పోలీసు ఉన్నతాధికారులను వేడుకున్నాడు.

## టిడిపి కార్యకర్త కు ఆర్థిక సహాయం

**వినుకొండ- ఆగస్టు 10, (మనసులు మాట )**

వినుకొండ మండలం పిట్టంబండ గ్రామం లోని ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త అందుగల నవీన అంజయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఉమ్మడివరం మాజీ సర్పంచ్ వీరగంధం ఆనంద్, నరగాయపాలెం మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, టిడిపి నాయకులు మేడ అశోక్, సీతారామయ్య తదితరులు సోమవారం అతని ఇంటికి చేరుకొని నవీన అంజయ్య పరామర్శించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు 50వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ టిడిపి నాయకులు వీరాంజనేయులు,మక్కెన శ్రీను, నేలపాటి రామాంజనేయులు, వీర గంధం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా జైల్ భరో కార్యక్రమం

- ప్రధాని మోడీ తన విధానం మార్చుకుంటే మరో క్విట్ ఇండియా ఉద్యమం తప్పదు

**రేపల్లె ఆగస్టు10మనసులోమాట**



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో పిలుపులో బాగంగా... రేపల్లెలో రాస్తారోకో చేపట్టినా కార్మిక,రైతు సంఘాలు నేతలు ఆరెస్టులు. సమస్యలైనా పరిష్కరించండి లేదా జైల్లో అయినా పెట్టండి సోమవారం నినాదాలు చేశారు..* కేంద్రంలో కార్మిక,రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలను మోడీ మానుకోకపోతే మరో స్వదేశీ క్విట్ ఇండియా ఉద్యమం తప్పదని కార్మికులు, రైతు,కౌలు రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నినాదాలు చేశారు. ఈరోజు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా రేపల్లె తాలూకా ఎదురు రోడ్డుపై రాస్తారోకో చేపట్టిన కార్మిక,రైతు నిరసనకారులను పట్టణ పోలీస్ లు అడ్డుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు,ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ* బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమంలో భారత దేశప్రజలు 1942 సంలో ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టారు,నేడు మోడీ కేంద్రప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశంలో రైతులు,కార్మికులు,కూలీలు సమస్యలు పరిష్కరించండి లేకపోతే జైల్లో పెట్టండి అని దేశవ్యాప్తంగా రోడ్లమీదకు వస్తున్న పరిస్థితికి నెట్టబడ్డారు. వ్యవసాయ రంగాన్ని, రైతులను మోసం చేస్తూ కేంద్ర ప్రభుత్వం అమెరికా లాంటి దేశాలతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడం,32 దేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతులు చేసుకోవడం ద్వారా దేశంలో రైతాంగానికి తీవ్రమైన నష్టం ఏర్పడుతుంది.రైతులు దేశవ్యాప్తంగా దీర్ఘకాలం చారిత్రాత్మకమైన పోరాటం చేస్తే మద్దతు ధర కల్పిస్తానని, రైతులకు నష్టం చేసే నల్లచట్టాలు రద్దు చేస్తానని రాతపూర్వకమైన హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం,నేడు దేశంలో రైతులకు పంట ఉత్పత్తి మీద 50% శాతం కలిపి గిట్టుబాటు ధర కల్పించమంటే మోడీ ప్రభుత్వానికి చేతకావడం లేదు,ఉన్న మద్దతు ధరలకు రైతులు పండించిన పంటను కొనుగోలు చేయటం లేదు ,ఆంధ్రరాష్ట్రంలో పొగాకు,ఆక్వా,మొక్కజొన్న,శనగ రైతులుకి గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలుపాలవుతున్నారు,దేశవ్యాప్తంగా కార్మిక వర్గం కనీస వేతనాలుపెంచమంటే,వేతనాలు పెంచి అమలుచేయలేని కేంద్రప్రభుత్వం రోజువారి నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతుంది ప్రజలు తిండి తినటానికి గడవని పరిస్థితిలోకి నెట్టబడుతున్నారు,వ్యవసాయ కూలీలకు అంత మేరకైనా ఉపాధి కల్పిస్తున్న ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చి కొత్త పథకాన్ని తీసుకురావడం వల్ల ఉపాధి కూలీలకు భవిష్యత్తులో పని దొరికే పరిస్థితి లేదు,ప్రభుత్వ రంగంలో ఉన్న ఎల్ఐసి,రైల్వే,మున్సిపల్,ఆర్టీసీ,బ్యాంకింగ్ లాంటి రంగాలను,వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను ,ప్రైవేటీకరించడం కోసం కార్పొరేట్ వాళ్ళకి దారా దత్తం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చర్యలు వల్ల భవిష్యత్తులో అన్ని ప్రైవేటుపరం అయి ప్రజలపై భారాలు పడతాయని అన్నారు,మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోపోతే స్వదేశంలో క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలు తప్పవని దేశంలో ఢిల్లీ నడిబొడ్డున యువకులు, విద్యార్థులు చేసిన పోరాటమే నిదర్శనమని రైతులు,కార్మికులు ఉమ్మడి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిఐటియు కార్మిక సంఘం జిల్లా నాయకులు కొప్పుల.గోపి,కే.ఝాన్సీ, జే.ధర్మరాజు,రైతు సంఘం నాయకులసిహెచ్. దానియేలు,కౌలురైతు సంఘం నాయకులు బి.మల్లి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే.రమేష్, పట్టణ ఆదర్శ వేదిక వై.కిషోర్, డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు సిహెచ్. ప్రకాష్, వివిధ ప్రజా సంఘాల నుండి కే.ఆశీర్వాదం,డి.అగస్టిన్,కే.రత్నకుమారి,వై. మేరీమణి, ఎన్.కృష్ణకుమారి,నరసింహ, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు

# రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**దుర్గి ఆగస్టు 10 ( మనసులో మాట)**



గత 20 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుర్గి ఇందిరమ్మ కాలనీ వాసుల కష్టాలు తీరే దిశగా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి అడుగులు పడ్డాయి. దుర్గి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గ సమాచారం సేకరణ కమిటీ సభ్యులు రుద్రాల రవి ప్రత్యేక చొరవతో, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ సహకారంతో రూ.50 లక్షల గ్రాంటు మంజూరైంది. అవసరమైన అన్ని అనుమతులు పూర్తయిన అనంతరం ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సీసీ రోడ్డు పనులను మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బుసా రామాంజనేయులు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ కాలనీ ప్రజల చిరకాల సమస్యకు పరిష్కారం చూపే దిశగా సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం సంతోషకరమైన విషయమని, కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు జనసేన పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కాలనీ ప్రజల సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేసిన దుర్గి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గ సమాచారం సేకరణ కమిటీ సభ్యులు రుద్రాల రవిని నాయకులు అభినందించారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, అభివృద్ధికి కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ , బుసా రామాంజనేయులు , రుద్రాల రవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య , కటకం భవనారాయణ, పగడాల కిష్టయ్య, సూరే సుబ్రమణ్యం, సూరే సుధీర్ మరియు దుర్గి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇందిరమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.





# మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి: డాక్టర్ భార్గవరెడ్డి

- **దగా డీఎస్సీ నిర్వహించి అర్హులకు అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వం**
- **చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ జరపాలి**

**సత్తెనపల్లి,ఆగస్ట్ 10, (మనసులో మాట):**

డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వయిరీ కావాలని, కారుకులైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీ జెన్ జెడ్ వార్ కార్యక్రమంలో భాగంగా వైయస్ఆర్సీపీ విద్యార్థి, యువజన విభాగం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఆధ్వర్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి తాలూకా సెంటర్ లోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ డిఎస్సీ నిర్వహణలో అక్రమాలకు పాల్పడ్డారని, స్పోర్ట్స్ కోటాలో 2% శాతాన్ని జీవో ద్వారా 3% శాతానికి మార్చి వారికి అనుకూలమైన వారికి ఉద్యోగాలను కట్టబెట్టి,మరల జీవోలను పూర్వంలానే ఉండే విధంగా మార్చారని,ఈ స్కామ్ కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి హామీని తక్షణమే అమలు చేయాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో కొండలు ఆవిరి అయిపోతున్నాయని,మట్టి దందా విచ్చలవిడిగా సాగుతుందని,మద్యం ఏరులై పారుతోందని, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుందని,సత్తెనపల్లి పట్టణం నడిబొడ్డున క్లబ్బులో పేకాట నడిపిస్తున్నారని,యువత గంజాయికి,పేకాటకి అలవాటు పడి,వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రజలందరూ గమనిస్తున్నారని,త్వరలోనే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,పట్టణ, మండల,గ్రామ,వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# డొంక రహదారుల ప్రతి పాదనలు శత శాతం రావాలి

**గుంటూరు, ఆగస్టు 10 (మనసులో మాట) :**

డొంక రహదారుల ప్రతిపాదనలు శత శాతం రావాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. పంట పొలాలకు వెళ్ళుటకు డొంక రహదారులు ఉపయోగపడతాయని అన్నారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, మండల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విబి జి రామ్ జి పనులలో వేతనదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలన్నారు. పంట బీమా శత శాతం చేయాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి అర్హత సాధించుటకు రైతుల నమోదు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ (పి.పి.పి) లో ప్రజల సానుకూల స్పందన పెరగాలని, అందుకు తగిన విధంగా నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు.

**11 నుండి ఆధార్ ప్రత్యేక శిబిరాలు**

జిల్లాలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఈ నెల 11వ తేదీ నుంచి పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. 11 నుంచి 14వ తేదీ వరకు మరియు 17 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బయో మెట్రిక్ అప్డేషన్ పెండింగ్ ను ఇందులో ప్రధానంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. 64,067 కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గణాంకాలు ఉన్నాయని తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు ఇందులో శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

## నల్లపాడు పరిధిలో గెస్ట్‌హౌస్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి..

# నలుగురు అదుపులో

**గుంటూరు, ఆగస్టు 10 (మనసులో మాట):**

నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ ఘటనలో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు గుంటూరు జిల్లా పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి సుమారు 8.50 గంటలకు ఇన్నర్ రింగ్ రోడ్డు, విఘ్నేశ్వర



నగర్ 1వ లైన్‌లోని ఓ గెస్ట్‌హౌస్‌లో తనిఖీలు చేపట్టారు. DSB DSP ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ CI2 పర్యవేక్షణలో, నల్లపాడు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఈ దాడి నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించి ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులను అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో 7 సెల్‌ఫోన్లు, రూ.17,750 నగదు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఒంగోలు గోపాల్ నగర్‌కు చెందిన ఇందేటి ఏడుకొండలు ప్రధాన నిర్వాహకుడిగా గుర్తించినట్లు తెలిపారు. మహిళల ఫొటోలను వాట్సాప్ ద్వారా పంపించి, వారిని కలిసేందుకు వచ్చే వ్యక్తుల నుంచి ఆన్‌లైన్‌లో నగదు బదిలీ చేయించుకున్నట్లు విచారణలో గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులు, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల కోసం నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో వ్యభిచారం, మాదకద్రవ్యాలు, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని గుంటూరు జిల్లా పోలీసులు స్పష్టం చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు, ఆగస్టు 10 (మనసులో మాట) :**

రాజధాని పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ సోమవారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 13వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించుటకు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, న్యాయాధికారులు, అఖిల భారత సర్వీసుల అధికారులు తదితరులు వచ్చే మార్గాలను, వారికి కేటాయించే స్థలాలను పరిశీలించారు. వేల సంఖ్యలో సాధారణ ప్రజానీకం హాజరు అయ్యే అవకాశాలు ఉంటాయని, అందుకు తగిన విధంగా కూర్చునే ప్రదేశాలు, తాగు నీరు, మరుగుదొడ్లు వంటి సదుపాయాలు దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. పార్కింగ్ ప్రదేశం, వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ ప్లాన్ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని ప్రదర్శించే శకటాలు తయారీ పూర్తి చేయాలని, 13వ తేదీన జరిగే తుది రిహార్సల్స్ లో పూర్తి స్థాయిలో ప్రదర్శన చూపాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు.




# నాణ్యత పరిశీలన అధికారులు ఎక్కడ?

- **తాడేపల్లి డీ మార్ట్‌లో నాణ్యత లోపాలపై కస్టమర్ ఆందోళన.. సిబ్బంది తీరుపై ఆరోపణలు**

**తాడేపల్లి ఆగస్టు 10 మనసులో మాట :**

ప్రముఖ రిటైల్ స్టోర్‌లో విక్రయిస్తున్న సరుకుల నాణ్యత, ప్యాకింగ్ తేదీలపై వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాడేపల్లిలోని డీ మార్ట్‌లో కొనుగోలు చేసిన ఓ సరుకు కొంతసేపటికే ఉబ్బిపోయిందని ఓ కస్టమర్ ఆరోపించడంతో వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.

కస్టమర్ తెలిపిన వివరాల ప్రకారం.. తన తల్లి, కుమారుడితో కలిసి ఉదయం డీ మార్ట్‌కు వెళ్లి కొన్ని సరుకులు కొనుగోలు చేశాడు. వాటిలో ఒక ప్యాక్ సాయంత్రానికి ఉబ్బిపోయిందని, దానిపై తేదీ కూడా స్పష్టంగా కనిపించలేదని ఆయన ఆరోపించారు. ఈ విషయాన్ని స్టోర్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడంతో వివాదం తలెత్తినట్లు తెలిపారు. తన సమస్యను పరిష్కరించాల్సిన స్టోర్ మేనేజర్ తనతో, తన కుమారుడితో దురుసుగా వ్యవహరించారని కస్టమర్ ఆరోపించారు. ఈ ఘటనను అక్కడున్న కొందరు వీడియో తీస్తుండగా, వీడియోలు తొలగించాలని, లేదంటే కేసు పెడతామని సిబ్బంది బెదిరించినట్లు కూడా ఆయన ఆరోపించారు.

విక్రయించే ఆహార పదార్థాలపై తయారీ, గడువు తేదీలు స్పష్టంగా ఉండటం, వాటి నాణ్యతను నిరంతరం పరిశీలించడం అవసరమని వినియోగదారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, తేదీలను పరిశీలించలేని వినియోగదారులు కొనుగోలు చేసే సమయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, స్టోర్‌లో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ప్యాకింగ్, తయారీ మరియు గడువు తేదీలను పరిశీలించాలని వినియోగదారులు కోరుతున్నారు. అలాగే, వినియోగదారుల ఫిర్యాదులపై సిబ్బంది వ్యవహరించే తీరుపై కూడా సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. గమనిక: ఘటనకు సంబంధించిన ఆరోపణలపై సంబంధిత డీ మార్ట్ యాజమాన్యం లేదా అధికారులు ఇచ్చే వివరణ అందుబాటులోకి వస్తే, దానిని కూడా ప్రచురణలో చేర్చడం సముచితం.






# ఎ.ఎం. రెడ్డి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో 'జాతీయ నులిపురుగుల నివారణ' అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఆగస్టు 10 (మనసులో మాట)::**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పెట్లూరివారిపాలెం లోని ఎ.ఎం. రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్-I ఆధ్వర్యంలో ఉప్పలపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎ.ఎం.రెడ్డి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణ అత్యంత కీలకమని తెలిపారు. చిన్న వయస్సు నుంచే శుభ్రమైన అలవాట్లను అలవర్చుకోవాలని, చేతులను సబ్బుతో క్రమం తప్పకుండా కడుక్కోవడం, శుభ్రమైన నీరు తాగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం మరియు పాదరక్షలు ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామీణ విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భర్గవ భూషణ్ రావు కార్యక్రమాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను వారి చేత ఆచరణలో పెట్టించేలా ప్రోత్సహించడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రొజెక్టర్ ద్వారా చిత్రాలు, ప్రజెంటేషన్లు ప్రదర్శిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నులిపురుగులు అంటే ఏమిటి, అవి శరీరంలోకి ఎలా ప్రవేశిస్తాయి, వాటివల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తీసుకోవడం, బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండడం మరియు ఆరోగ్య సిబ్బంది ఇచ్చే నులిపురుగుల నివారణ మాత్రలను సరిగ్గా తీసుకోవడం వంటి అనేక అంశాలను విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చీకటి అజయ్ కుమార్ సమన్వయం చేయగా, ఉప్పలపాడు పాఠశాల హెడ్‌మాస్టర్ జి.లక్ష్మీ నరసింహం, ఉపాధ్యాయురాలు యేసమ్మ మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొని సహకారాన్ని అందించారు. "నేడు అవగాహన – రేపు ఆరోగ్యం" అనే సందేశంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు, వారి ద్వారా కుటుంబాలు మరియు సమాజంలో పారిశుధ్యం పై చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు.





# ప్రకృతి వ్యవసాయంతో ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోవచ్చు

- **జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి**

**నాదెండ్ల, ఆగస్టు 10 మనసులోమాట**

ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం, బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా పంటలను సమర్థంగా సాగు చేసుకోవచ్చని పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి తెలిపారు. "రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా సోమవారం నాదెండ్ల మండలం చందవరం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలను సంరక్షించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం చందవరం గ్రామానికి చెందిన రైతు గొరపాటి మస్తాన్‌రావు పత్తి పంటను, అలాగే సొంటినేని శివనాగేశ్వరరావు సమగ్ర ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు నేలలో తేమను కాపాడుకోవడం, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పంటల్లో వైవిధ్యం పాటించడం, అంతర పంటలు సాగు చేయడం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు విస్తృతంగా అవలంబించాలని సూచించారు. తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితుల్లో కూడా పంటల దిగుబడిని నిలకడగా పొందేందుకు పి ఎం డి ఎస్ అంతర పంటలు, మల్చింగ్, పంటల వైవిధ్యీకరణ వంటి పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ముఖ్యంగా పి ఎం డి ఎస్ ద్వారా నేలలో తేమను సద్వినియోగం చేసుకోవడంతో పాటు పశుగ్రాసం, అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని, తక్కువ నీటితో పంటలను సాగు చేసే విధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె. సుధారాణి, ఎస్.కె. సైదా, ఆర్ ఎస్ కె సిబ్బంది ఎస్.కె. షాహీర్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ సత్యవతితో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలతో నందిగామ దాహార్తికి శాశ్వత పరిష్కారం విప్ తంగిరాల సౌమ్య

**నందిగామ ఆగస్టు 10 (మనసులో మాట)**

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - 10 లక్షల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు భూమిపూజ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. కృష్ణా నది జలాలను వినియోగించుకుని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న తాగునీటి ప్రాజెక్టులో భాగంగా సోమవారం 9వ వార్డు ముక్కపాటి నగర్‌లో 10 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. గుడిమెట్ల వద్ద కృష్ణానది నుంచి నీటిని తీసుకుని నందిగామ పట్టణానికి సరఫరా చేసే ప్రణాళికలో భాగంగా ఈ ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడి, వేసవిలోనూ నీటి కొరత సమస్యను అధిగమించే అవకాశం ఏర్పడనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం జరిగిందని విమర్శిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నందిగామ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కృష్ణా నది నీటిని ఆధారంగా చేసుకుని నందిగామ ప్రజల దాహార్తిని శాశ్వతంగా తీర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని,ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.





# మానవత్వం చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ అంకారావు

- **కండక్టర్ అంకారావును అభినందించిన డిపో మేనేజర్ యద్దనపూడి వేణుబాబు**

**చిలకలూరిపేట ఆగస్టు10 మనసులోమాట**

ఆర్టీసీ కండక్టర్ అంకారావు చూపించిన నిజాయితీ సమాజంలో మానవత్వం ఇంకా మిగిలి ఉంది అనటానికి ఒక నిదర్శనం. కండక్టర్ అంకారావు తన ఉద్యోగ నిర్వహణలో భాగంగా చిలకలూరిపేట నుండి విజయవాడ వెళుతున్న క్రమంలో గుంటూరు నుండి విజయవాడకు ప్రయాణిస్తున్న ఒక మహిళ బంగారు ఆభరణాలు 5000 రూపాయలు నగదు ఉన్న హ్యాండ్ బ్యాగును మర్చిపోయి విజయవాడలోని కనకదుర్గమ్మ వారధి స్టేజి వద్ద దిగిపోగా బస్సు బస్టాండ్ కి వెళ్లిన తరువాత కండక్టర్ అంకారావు బస్సులో చెక్ చేస్తున్న సమయంలో హ్యాండ్ బ్యాగు కనిపించగా దాన్ని భద్రపరిచగా మహిళ బస్సు వద్దకు వచ్చి బస్సులో వెతుకుతున్న సమయంలో కండక్టర్ అంకారావు ఆమెను అడిగి హ్యాండ్ బ్యాగ్ ఆమెది అని నిర్ధారించుకుని ఆమె హ్యాండ్ బ్యాగును ఆమెకు అందజేశారు. తన బ్యాగును భద్రపరిచి తనకు అప్పగించినందుకు ఆర్టీసీ కండక్టర్ అంకారావుకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. విషయం తెలుసుకున్న డిపో మేనేజర్ యద్దనపూడి వేణుబాబు మాట్లాడుతూ నిజాయితీ చాటుకున్న కండక్టర్ అంకారావుఆర్టీసీ సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. కండక్టర్ అంకారావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని డిపో మేనేజర్ యద్దనపుడి వేణుబాబు అన్నారు.





# మత్తు పదార్థాలు లేని భారత్‌ను నిర్మిద్దాం

- **ఎం.ఏ.ఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్'**

**నరసరావుపేట ఆగస్టు 10 (మనసులో మాట)::**

స్థానిక ఎమ్.ఎ.ఎమ్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బ్రహ్మకుమారీస్ మరియు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" (మత్తు పదార్థాల రహిత భారత్) అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల ఛైర్మన్ ఎమ్. ఆర్.శేషగిరి రావు మరియు డైరెక్టర్ డి.శ్రావ్య పృథ్వీరాజ్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, స్పష్టమైన ఆశయాలు మరియు లక్ష్యాలతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రశాంతమైన మనస్సు కోసం ధ్యానం, యోగా పాటించాలని, సన్మార్గంలో నడుస్తూ కుటుంబానికి అండగా ఉంటూ, సానుకూల దృక్పథం మరియు ఆధ్యాత్మిక చింతనతో సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని అవగాహన కల్పించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ ప్రతినిధుల సమక్షంలో విద్యార్థినులందరిచే "నషా ముక్తి ప్రతిజ్ఞ" చేయిస్తూ, "నషా రహిత భారత్ ఆరోగ్యకర భారత్ ఆనందమయ భారత్" లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నందిగామ డివిజన్లో పి జి ఆర్ ఎస్ లో 25 ఫిర్యాదులు


**నందిగామ, ఆగస్టు 10 (మనసులో మాట)**

నందిగామ డివిజన్ ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమాన్ని నందిగామ ఆర్డీవో జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 25 వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ 15, సర్వే 1, విద్యుత్ 1, మున్సిపాలిటీ 3, ఎక్సైజ్ 1, పంచాయతీరాజ్ 2, విద్య 1, వ్యవసాయ శాఖకు సంబంధించి 1 ఫిర్యాదు అందాయి. ప్రతి ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు వాస్తవ పరిస్థితుల ఆధారంగా త్వరితగతిన చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆర్డీవో సూచించారు.

# గణపవరంలో గుట్టుచప్పుడు కాకుండా కోడి పందాలు.. ఇద్దరి అరెస్ట్!

**నాదెండ్ల ఆగస్ట్ 10 మనసులోమాట**

నాదెండ్ల మండలం గణపవరం శివారులోని కుప్పగంజి వాగు ప్రాంతంలో ఎవరికీ తెలియకుండా రహస్యంగా కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వారు వెంటనే స్పందించారు. ఆదివారం రాత్రి ఆ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎస్సై వెంకటేశ్వరరావు, ఈ అక్రమ పందాలకు పాల్పడుతున్న ఇద్దరు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి



రెండు పందెం కోళ్లతో పాటు, రెండు బైకులు మరియు కొంత నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి






**రేపల్లె ఆగస్టు10మనసులోమాట**

కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న నారా లోకేష్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం పరిశీలకులు కడప శేషు అన్నారు సోమవారం వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడచిన డీఎస్సీలో నారా లోకేష్ అక్రమాలకు పాల్పడ్డాడని విద్యార్థులను నట్టేట ముంచారని దీనికి సంబంధించి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మూడు రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది అన్నారు ఈ దీక్షలు శాంతియుతంగా చేస్తుంటే పోలీసులు అత్యుత్సాహంతో రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పీఠ నాగమోహన్ కృష్ణను మరికొంతమంది నాయకులను నిర్దాక్షిణ్యంగా పట్టణ సీఐ తన సిబ్బందితో దీక్ష వద్ద నుండి ఈడ్చుకొని పోవడం దుర్మార్గపు చర్య అని అన్నారు సోమవారం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ స్థాయిలో రేపల్లె అంకమ్మ చెట్టు వద్ద నుండి బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు భారీ ద్విచక్ర వాహనర్యాలీ నిర్వహించి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలంటూ డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీఠ నాగమోహన్ కృష్ణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో జరిగిన డి ఎస్ సి అక్రమాలకు వ్యతిరేకంగా రేపల్లె నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ నాయకత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడపా శేషు , యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు చందన్ నాగ్ తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారనియన్నారు ఈ భారీ బైక్ ర్యాలీకి డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు మరియు రేపల్లె నియోజకవర్గ ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందిఅనితెలియజేసారు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన డి ఎస్ సినిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని, లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుతో మరియు వారి కష్టంతో ఈ ప్రభుత్వం ఆడుకుంటోందని నాయకులు మండిపడ్డారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు తక్షణమే పూర్తి స్థాయిలో న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ర్యాలీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గూడపాటి శ్రీనివాసరావు చిత్రాల ఓబేదు, చిమట బాలాజీ కరేటి శేషగిరిరావు కర్రీ కృష్ణారెడ్డి అబ్దుల్ కుద్దుస్ లియాకత్ భాష మేడికొండ అనిల్ కుమార్ సముద్రాల ప్రభు కిరణ్ డాక్టర్ అతిక్ వీసం నాగలక్ష్మి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలి: మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

- **వినుకొండలో వైసీపీ ఆధ్వర్యంలో మెగా నిరసన ర్యాలీ..!**





**వినుకొండ- ఆగస్టు 10, (మనసులో మాట )**

కూటమి ప్రభుత్వంలో మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను ఘోరంగా దగా చేశారని, అక్రమాలపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు డిమాండ్ చేశారు. డీఎస్సీలో జరిగిన అన్యాయాలపై వైఎస్సార్‌సీపీ ఇచ్చిన పిలుపు మేరకు వినుకొండలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మాట్లాడుతూ. విద్యాశాఖ మంత్రి లోకేష్ పర్యవేక్షణలో మెగా డీఎస్సీ ప్రక్రియ పూర్తి పక్షపాతంగా జరిగిందని బొల్లా బ్రహ్మనాయుడు ఆరోపించారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, కేవలం కూటమి కార్యకర్తలకే ఉద్యోగాలు కట్టబెట్టారని మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో జీతాలు ఇచ్చే ప్రభుత్వ ఉద్యోగాలను సొంత కంపెనీ నియామకాల్లా మార్చేయడం అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే తక్షణమే సీబీఐ ఎంక్వైరీ వేయించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని, లేనిపక్షంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని బొల్లా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా కంట్రోల్ తప్పాయని బొల్లా ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, మత్తు పదార్థాలు, ఇల్లీగల్ బెట్టింగ్‌లు, రౌడీషీటర్ల ఆగడాలు ఎక్కడికక్కడ పెరిగిపోయాయని మండిపడ్డారు. వైజాగ్ లో డాక్టర్ విద్యార్థిని ప్రియాంకపై కొందరు పెద్దల పిల్లలు మద్యం, గంజాయి మత్తులో కారుతో ఢీకొట్టి దారుణంగా ప్రాణాలు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు పోయాక పరిహారం ప్రకటించడం కాదని, అసలైన నిందితులను కఠినంగా శిక్షించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. వినుకొండతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పగలు పూటే ఇళ్లల్లో పడి దోపిడీలు, హత్యలు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు.. ప్రతిపక్షాలు చేసే శాంతియుత నిరసనలను అడ్డుకోవడంలోనే శ్రద్ధ చూపిస్తున్నారని విమర్శించారు. ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వకుండా నిరసన శిబిరాలను తొలగించడం, 144 సెక్షన్ పేరుతో వేధించడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనన్నారు. నూజివీడులో సైతం పోలీసుల అండతో కూటమి నాయకులు రెచ్చగొట్టేలా వ్యవహరించినా, వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంయమనం పాటించాయని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పటి ప్రతిపక్షాలు ఎన్నో ధర్నాలు, నిరాహార దీక్షలు చేసినా ఎప్పుడూ అడ్డుకోలేదని, ఇప్పుడు తమ గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే రాష్ట్రంలో భయాందోళనలో ఉన్న ప్రజలకు స్పష్టతనిచ్చి శాంతిభద్రతలను అదుపులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# నేడే నరసరావుపేటలో 'తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాల ప్రారంభం



- **అందుబాటులోకి కొత్త వైద్యవిభాగాలు,రూ.55 కోట్లతో ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణానికి సన్నాహాలు**
- **వాహనాలను ప్రారంభించనున్న మంత్రి సత్యకుమార్**

**నరసరావుపేట, ఆగస్టు 10 (మనసులో మాట)::**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మంగళవారం 'తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్' నూతన వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా జరగనుంది. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 500 'తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించగా, తొలివిడతగా సిద్ధం చేసిన 300 వాహనాలను మంత్రి సత్యకుమార్ నరసరావుపేట నుంచే ప్రారంభించనున్నారు. ఈ వాహనాలన్నీ ఇప్పటికే పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను సందర్శించి, వాహనాల ప్రదర్శన మరియు సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో పల్నాడు జిల్లాకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలతో పాటు ఎంపీ కూడా పాల్గొననున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నరసరావుపేట లింగంగుంట్ల లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన పలు మౌలిక వైద్య సదుపాయాలను కూడా మంగళవారం మంత్రి ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన ఆర్ఓ ప్లాంట్, డయాలసిస్ యూనిట్, నియోనేటల్ (శిశు సంరక్షణ) యూనిట్, హైటెక్ ల్యాబ్, ఫిజియోథెరపీ యూనిట్‌లను మంత్రి ప్రజలకు అంకితం చేయనున్నారు. ఈ కొత్త విభాగాల వల్ల పేద ప్రజలకు మరింత మెరుగైన ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మరోవైపు నరసరావుపేట ప్రభుత్వ పాత ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నాబార్డు నిధులు సుమారు రూ. 55 కోట్ల అంచనా వ్యయంతో 'మదర్ అండ్ చైల్డ్ హెల్త్' (ఎంసీహెచ్) బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు.దీనికి సంబంధించిన శంకుస్థాపన తేదీని మంగళవారం నాటి కార్యక్రమంలో ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రారంభోత్సవాల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి తో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.



# ములకలూరులో అక్రమ మైనింగ్‌కు నాడు శ్రీకారం చుట్టిందే గోపిరెడ్డి!

- కూటమి ప్రభుత్వ పారదర్శక పాలన, అభివృద్ధిని చూసి ఓర్వలేకే అబద్ధపు ప్రచారాలు: టీడీపీ నాయకులు
- వైకాపా నేతల వెంచర్లకు మట్టి తరలించి కోట్లు వెనకేసుకున్న మాజీ ఎమ్మెల్యే
- పల్నాడు జిల్లా వ్యాప్తంగా సర్వత్రా ప్రశంసలు అందుకంటున్న ఎమ్మెల్యే అరవింద బాబు సుపరిపాలన



**నరసరావుపేట,ఆగస్టు 10 (మనసులో మాట)::**
ములకలూరు గ్రామంలో అక్రమ మైనింగ్ ప్రారంభించిందే మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని, వైకాపా నాయకుల వెంచర్లకు మట్టి తరలించి కోట్లు సంపాదించిందే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైకాపా ప్రభుత్వంలో తాను చేసిన అక్రమాలు, అన్యాయాలు, దోపిడీ, దుర్మార్గాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజారంజక పాలన అందిస్తున్న ఉమ్మడి కూటమి నాయకులపై మోపాలని గోపిరెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని సూచిస్తూ, తెలుగుదేశం పార్టీ నాయకులు గోపిరెడ్డి చేసిన అభియోగాలను తీవ్రంగా ఖండించారు.

**మైనింగ్ అక్రమాలపై సమాధానం చెప్పాలి: చింతిరాల బాలు**

టీడీపీ ఎస్సీ సెల్ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి చింతిరాల బాలు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ములకలూరు గ్రామంలో పర్యటించి మైనింగ్ మాఫియా, వాగు మాఫియా అంటూ చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ములకలూరు పరిధిలో ప్రభుత్వ, వక్ఫ్ తదితర భూముల్లో మైనింగ్ జరిగిన విషయంపై అప్పటి ప్రభుత్వ పెద్దలు, అధికారుల పాత్రపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ములకలూరు పరిధిలోని వాగు ప్రాంతాల్లోనూ గతంలో మట్టి తరలింపు, తవ్వకాలపై అనుమతులు ఎలా వచ్చాయో ప్రజలకు వివరించాలని బాలు ప్రశ్నించారు. వివిధ వెంచర్లకు అనుమతుల విషయంలో అప్పటి అధికార వ్యవస్థలో జరిగిన వ్యవహారాలపై కూడా విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. తమ వద్ద సంబంధిత పత్రాలు ఉన్నాయని, అవసరమైతే వాటిని ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే రాజకీయ విమర్శలు చేస్తున్నారని బాలు ఆరోపించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మకంగా మాట్లాడితే స్వాగతిస్తామని, అయితే ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

**అభివృద్ధిని అడ్డుకోవడమే వైకాపా నైజం: నూనె రాజు**

ములకలూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు నూనె రాజు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో వాటిని అడ్డుకోవడం మినహా వైకాపా నేతలకు మరో పని లేదని విమర్శించారు. ఎమ్మెల్యే అరవింద బాబు ఆధ్వర్యంలో గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని అన్నారు. గ్రామంలో గతంలో ఇబ్బందికరంగా ఉన్న ప్రాంతాలను అభివృద్ధి చేసి ప్రజలకు అనుకూలంగా మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. రహదారులు, వాగు పరిసరాలు, ప్రజా సౌకర్యాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు.ఎమ్మెల్యే అరవింద బాబు కుల, మత భేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నారని నూనె రాజు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ పార్టీ కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్తున్నారని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు జరిగిన వ్యవహారాలపై సమాధానం చెప్పకుండా ప్రస్తుత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. అభివృద్ధి పనులను పరిశీలించి లోపాలు ఉంటే ఆధారాలతో ప్రశ్నించాలని, అంతేకానీ రాజకీయ ప్రయోజనాల కోసం అబద్ధాలు, నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సూచించారు.

**కూటమి ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని టీడీపీ నాయకులు తెలిపారు. ములకలూరు అభివృద్ధికి ఎమ్మెల్యే అరవింద బాబు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలకు ఉపయోగపడే పనులను రాజకీయ వివాదాలుగా మార్చకుండా అన్ని వర్గాలు సహకరించాలని కోరారు. అక్రమ మైనింగ్ పై ఎవరైనా ఆరోపణలు చేస్తే సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధిపైనే రాజకీయ పార్టీలు దృష్టి పెట్టాలని వారు సూచించారు.

## మాగల్లు రైతుల తరపున ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్ట్ చందు

**నందిగామ, ఆగస్టు 10 (మనసులో మాట)**
మండలం మాగల్లు గ్రామంలోని మసీదు రోడ్డును నిర్మించాలని కోరుతూ గ్రామ రైతులు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)కు అర్జీ అందజేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో రైతుల తరపున సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మసీదు రోడ్డు గత 15 సంవత్సరాలుగా అధ్వాన్నంగా మారిన రోడ్డు సుమారు 235 మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అర్జీలో పేర్కొన్నారు. ఈ రోడ్డు ద్వారానే రైతులు ప్రతి రోజూ తమ వ్యవసాయ పొలాలకు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. వర్షాకాలంలో



రోడ్డు పూర్తిగా బురదమయంగా పూర్తి అధ్వాన్నంగా మారడంతో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ సామగ్రి రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని రైతులు వాపోయారు. మండల అభివృద్ధి నిధుల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించి, సంబంధిత అధికారులతో స్థల పరిశీలన చేయించి, అంచనాలు రూపొందించి పటిష్టంగారోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అర్జీలో కోరిన రైతులు.

## లోకకళ్యాణార్థం వినుకొండలో యాగాలు



**వినుకొండ, ఆగస్టు 10, (మనసులో మాట)**
వినుకొండ పాత శివాలయం నందు డాల్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా చండీయాగం,లక్ష్మి కుబేర యాగం రెండవ రోజుకు చేరుకున్నాయి లోక కళ్యాణ అర్థం రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ,వ్యాపార అభివృద్ధి జరగాలని కోరుతూ ఆదివారం ప్రారంభమైన యాగం ఐదు రోజులపాటు సాగుతుందని ఇందుకోసం తాటాకులతో ప్రత్యేక యాగశాల ఏర్పాటు చేశారు. వేదపండితులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో 700 మంత్రాలను 25 మంది పండితులచే పారాయణం చేస్తూ హోమం నిర్వహిస్తారని పర్యవేక్షకులు చందోలు మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందోలు మల్లికార్జునరావు,పెండ్యాల పుల్లారావు, కన్నెగండ్ల కోటేశ్వరరావు, సురేష్ తదితరులు తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రెడ్డిపాలెం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య సేవలు



**వినుకొండ -ఆగస్టు 10, (మనసులో మాట )**
మ్యూజియంలో మండలంలోని రెడ్డిపాలెం ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు కాలనీకి చెందిన 20 మంది శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. డాక్టర్ మహదేవ్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మహాదేవ్ మాట్లాడుతూ పేదలు ఆయుర్వేద వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు.

## వినుకొండ కోర్టులో సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**వినుకొండ--ఆగష్టు 10, (మనసులో మాట)**
వినుకొండ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 12, 2026న రెండో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కోర్టు వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. కోర్టు పరిధిలోని రాజీ మార్గంలో పరిష్కరించదగిన సివిల్, క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం ఆదా అవుతాయని, సివిల్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకున్న కక్షిదారులకు చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి చెల్లించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కేసులను పరిష్కరించుకోవాలనుకునే కక్షిదారులు వినుకొండ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టును నేరుగా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోర్టు అధికారులు కోరారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కంభంపాడు విద్యార్థినీలు ఎంపిక



**వినుకొండ- ఆగస్టు 10, (మనసులో మాట )**

రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలకు నూజెండ్ల మండలం , ఖమ్మంపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఇరువురు విద్యార్థినిలు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఎం. వి.నాగ బసవయ్య తెలిపారు. నరసరావు పేట పట్టణంలో అండర్ సెవెన్ పోటీలలో పాల్గొని విజేతలు గా నిలిచిన తమ పాఠశాల విద్యార్థినీలు జి. వెంకటలక్ష్మి, కె.అఖిల తిరుపతి నగరంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొనబోతున్నట్లు ఆయన వెల్లడించారు .ఈ సందర్భంగా విద్యార్థినిలను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఏ. రాజును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు అంజిరెడ్డి, శ్రీనివాసరావు, సూర్యప్రకాశరావు ,గోవిందు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

## బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల లక్ష్యం:జిల్లా అదనపు ఎస్పీ రోహిత్ కుమార్



- **మహిళలు, వృద్ధుల ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశం**
- **అర్జీదారులకు అండగా నిలిచి సహాయపడిన పోలీస్ సిబ్బంది**

**నరసరావుపేట ఆగస్టు 10 (మనసులో మాట)::**
పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించి, బాధితులకు అత్యుత్తమ పోలీస్ సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పల్నాడు జిల్లా అదనపు పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ కుమార్ చౌదరి స్పష్టం చేశారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు, పలు రకాల మోసాలు, బెదిరింపులు మరియు భూ ఆక్రమణలకు సంబంధించి మొత్తం 83 ఫిర్యాదులు అందాయి. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన అదనపు ఎస్పీ గారు, వాటిని నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రిఫర్ చేశారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయి విచారణను వేగవంతం చేయాలని, చట్టప్రకారం బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు.కాగా,పోలీస్ కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారికి ఫిర్యాదులు రాసి ఇవ్వడంలో పోలీస్ సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించారు.

# డీఎస్సీ అక్రమాలపై సిబిఐ దర్యాప్తు జరపాలి: వైఎస్సార్‌సీపీ డిమాండ్

- **నరసరావుపేటలో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ – ఆర్డీవోకు వినతిపత్రం అందజేత**

**నరసరావుపేట, ఆగస్టు 10 (మనసులో మాట)::**
తెలుగుదేశం పార్టీ అంటేనే వెన్నుపోటు పార్టీ అని, మెగా డీఎస్సీలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. డీఎస్సీ అక్రమాలపై సిబిఐ దర్యాప్తు జరపాలని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని మరియు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనూరు గౌతమ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పది రోజులుగా డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ అలుపెరగని పోరాటం చేస్తోందని తెలిపారు. కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం, రిలే నిరాహార దీక్షలు





చేపట్టడం, నేడు భారీ ర్యాలీ నిర్వహించడం ఇందులో భాగమేనన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కనుసన్నల్లోనే డీఎస్సీ అక్రమాలు జరిగాయని, ఫస్ట్ ర్యాంకర్ నవీన్‌కు ఉద్యోగం ఇవ్వకపోవడం, స్పోర్ట్స్ కోటా పేరుతో దాదాపు 400 ఉద్యోగాలు అమ్ముకోవడం దారుణమని మండిపడ్డారు. 1:1 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు పిలిచి ఉద్యోగాలు ఇవ్వకుండా అన్యాయం చేశారని, జీవో నంబర్ 4 మరియు 47లను ఎందుకు తెచ్చారు, ఎందుకు రద్దు చేశారో ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. మేము మెరిట్ సాధించిన ఉపాధ్యాయులకు వ్యతిరేకం కాదని, రాత పరీక్ష కూడా రాయకుండా స్పోర్ట్స్ కోటాలో అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారికి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిని తొలగించి, నిజమైన మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులను తీవ్రంగా మోసం చేశారని, పంటలకు మద్దతు ధర లేక, డిఏపి, యూరియా ఎరువులు అందక రైతులు అల్లాడిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీ పేరుతో, ఇప్పుడు సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, ఈ లోపాలన్నింటికీ జవాబు చెప్పలేక వైఎస్సార్‌సీపీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. డీఎస్సీ లోపాలపై తక్షణమే సిబిఐతో సమగ్ర దర్యాప్తు చేయించి బాధ్యులను శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

- **కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌కు 116 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌కు మరో 25**
- **కాలపరిమితిలోగా బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం**

**నరసరావుపేట, ఆగస్టు 10 (మనసులో మాట)::**
ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును నిర్దేశిత కాలపరిమితిలోగా పరిష్కరించి బాధితులకు తగిన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించగా, వివిధ సమస్యలపై మొత్తం 116 అర్జీలు



వచ్చాయి. అదేవిధంగా, సబ్ డివిజన్ల వారీగా నిర్వహించిన 'రెవెన్యూ క్లినిక్' ద్వారా మొత్తం 25 దరఖాస్తులు నమోదయ్యాయి. వీటిలో గురజాల సబ్ డివిజన్ నుంచి 4, సత్తెనపల్లి నుంచి 9, నరసరావుపేట నుంచి 12 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్ల అధికారులతో మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు వస్తుంటారని, ప్రతి అర్జీని ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా జిల్లా అధికారులు జవాబుదారీతనంతో బాధ్యతలు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యపై తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు

**చిలకలూరిపేట ఆగస్టు 10 మనసులో మాట**
పట్టణంలోని పోలిరెడ్డి పాలెం నుండి మదర్ థెరిస్సా కాలనీకి వెళ్లే మార్గంలో వర్షపు నీరు, మురుగునీరు రోడ్డుపై నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తక్షణమే స్పందించారు. ప్రజల ఇబ్బందులను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమిషనర్ శ్రీహరి బాబు



ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన శానిటేషన్ మేస్త్రి తోట కోటేశ్వరరావు, జేసీబీ సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, మురుగునీటిని నిలవకుండా పూర్తిగా శుభ్రం చేయించారు. కాలనీవాసుల సమస్యను అర్థం చేసుకుని, సకాలంలో స్పందించి తక్షణ పరిష్కారం చూపిన కమిషనర్ పి. శ్రీహరి బాబు చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ హయాంలో ఆడబిడ్డలపై పూటకో అఘాయిత్యం.. రోజుకో నేరం : ప్రత్తిపాటి

- గంజాయి, కల్తీ మద్యం, మాదక ద్రవ్యాల విక్రయాలు ప్రోత్సహించడం ద్వారా.. ఆడబిడ్డలపై నేరాలకు జగనే పరోక్షంగా సహకరించాడు : ప్రత్తిపాటి
- ఐదేళ్లు ఆడబిడ్డల రక్షణని విస్మరించిన జగన్, నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాడు : ప్రత్తిపాటి
- నేరస్తుల్ని పరామర్శించే జగన్. ప్రియాంక ఘటనలో ఆమె కుటుంబం తరుపున మాట్లాడటం విచిత్రంగా ఉంది : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట ఆగస్టు 10మనసులో మాట**
" వైద్య విద్యార్థిని ప్రియాంక మరణం తీవ్ర విచారకరం. వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాల్సిన యువతి, మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకుల దుశ్చర్యతో ప్రాణాలు పోగొట్టుకోవడం అత్యంత బాధాకరం. ప్రియాంక ప్రమాద ఘటనపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బాధితురాలికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూశారు. ప్రియాంకను కారుతో ఢీకొన్న నిందితులకు చట్ట ప్రకారం కఠిన శిక్షలు పడేలా చూడాలని సీఎం స్థానిక జిల్లా ఎస్పీని ఆదేశించారు. యువతి మరణానంతరం కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించి, ప్రభుత్వపరంగా అండగా ఉంటామని, నిందితుల్ని కఠినంగా శిక్షిస్తామని భరోసా ఇచ్చారు. తన కుమార్తె ప్రమాద ఘటనపై ఏపీ పోలీసుల దర్యాప్తు తీరుపై తనకు నమ్మకముందని స్వయంగా మృతురాలి తండ్రే స్పష్టం చేశారు.



**ప్రియాంక ఘటనలో నేరస్తుల్ని సమర్థించాల్సిన జగన్.... మృతురాలి తరుపున మాట్లాడటం విచిత్రంగా ఉంది.**

ప్రియాంక ప్రమాదానికి గురైనప్పుడు, ఆమె ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్లాడుతున్నప్పుడు జగన్ కు ఆమె వేదన.. కుటుంబ సభ్యుల రోదన గుర్తురాలేదు. పొరుగు రాష్ట్రంలో ఉండే ప్రియాంక తల్లిదండ్రులు ఏపీ పోలీసుల పనితీరుపై తమకు నమ్మకముందని చెబుతుంటే.. జగన్ మాత్రం పనిగట్టుకొని పోలీస్ వ్యవస్థపై విమర్శలు చేస్తున్నాడు. యువతి మరణించిన వెంటనే కనీస మానవత్వం లేకుండా, జగన్ ప్రభుత్వంపై, పోలీసులపై దుష్ప్రచారానికి తెరలేపాడు. వైద్య విద్యార్థిని మరణాన్ని రాజకీయ అంశంగా మలిచే ప్రయత్నం చేస్తున్న జగన్ వైఖరిని ప్రజలు ఆమోదించరు. 'ప్రియాంక ప్రమాద ఘటనలో ప్రభుత్వం సకాలంలో స్పందించలేదు.. పోలీసులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు' అన్న జగన్ వ్యాఖ్యలు పచ్చి బూటకమనే చెప్పాలి. రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఘటన జరుగుతుందా.. దాన్ని ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై నెట్టేసి ఎలా బురద జల్లుదామా, వ్యవస్థలపై ఏ విధంగా దుమ్మెత్తిపోదామా అన్న ఆలోచనల్లోనే జగన్ బతుకుతున్నాడు. ఎప్పుడూ నేరస్తుల్ని పరామర్శిస్తూ, వారికి అండగా నిలిచే జగన్.. ప్రియాంక విషయంలో ఆమె మరణానికి కారకులైన యువకుల్ని సమర్థించకుండా, యువతి తరుపున మాట్లాడటం చాలా విచిత్రంగా ఉంది.

**జగన్ హయాంలో ఆడబిడ్డలపై పూటకో అఘాయిత్యం..రోజుకో నేరం.**

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడూ ఆడబిడ్డల రక్షణ గురించి ఆలోచించలేదు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో నేరాలు, ఘోరాలు విచ్చలవిడిగా పెరిగాయని, ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు, గృహహింస, వేధింపుల వంటి ఘటనలు ఏటేటా పెరిగాయని స్వయంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్.సీ.ఆర్.బీ నివేదికే చెప్పింది. 201923 మధ్య మహిళలపై పూటకో అఘాయిత్యం, రోజుకో నేరానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారకుడైన జగన్.. నేడు ఆడబిడ్డల రక్షణపై మొసలికన్నీరు కారుస్తున్నాడు. ఐదేళ్ల రాష్ట్రంలో గంజాయి, కల్తీ మద్యం, మాదకద్రవ్యాల్ని విక్రయాన్ని ప్రోత్సహించడం ద్వారా, మహిళలపై నేరాలకు పరోక్షంగా జగనే అండగా నిలవడం వాస్తవం కాదా? పసలేని దిశ చట్టంతో మూడువారాల్లో నిందితుల్ని ఉరికంబం ఎక్కిస్తామని ప్రగల్బాలు పలికిన జగన్, ఒక్క నేరస్తుడిని కఠినంగా శిక్షించింది లేదు. కేంద్ర ఆమోదం లేని ఉత్తుత్తి చట్టంతో.. జగన్ ఆడబిడ్డల్ని మోసగించి, తన రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకున్నాడు. రాష్ట్రంలో జరిగే ప్రతి ఘటనను ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తూ, ప్రజల్లో అసంతృప్తి పెంచి, రాష్ట్ర పెట్టుబడుల్ని అడ్డుకోవాలన్నదే జగన్ కుయుక్తి." అని రాజమహేంద్రవరం పార్లమెంట్ టీడీపీ కోఆర్డినేటర్, శాసనసభ్యులు ప్రత్తిపాటి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలి



- రైతులకు వ్యవసాయ కళాశాల ఎల్‌నినో కంబాట్ బృందం సూచనలు

**యడ్లపాడు ఆగస్టు 10**
**మనసులో మాట**
వర్షాధార ప్రాంతాల్లో పంటల ఎంపిక, విత్తన సమయం, నేలలో తేమ సంరక్షణ, నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తే ఎల్‌నినో ప్రభావాన్ని కొంతవరకు అధిగమించవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు తెలిపారు పల్నాడు జిల్లా, యడ్లపాడు మండలం, లింగారావుపాలెం, సొలస , చంగిస్ ఖాన్ పేట మరియు కొండవీడు గ్రామాలలో పర్యటించిన ఎల్‌నినో కంబాట్ టీమ్ శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉండటంతో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. వర్షపాతం లోటు, అధిక ఉష్ణోగ్రతలతో దీర్ఘకాలిక పొడి పరిస్థితుల వలన పంటలకు ముప్పు వాటిల్లుతుందని అందువలన రైతులు తక్కువ నీటితో పండే పంటలవైపు మళ్ళాలని సూచించారు. వరి, చెరకు వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలపై నీటి కొరత ప్రభావం ఎక్కువగా ఉండవచ్చని, విత్తనాలు మొలకెత్తడంలో ఆలస్యం, పుష్పించే దశలో తేమ కొరత, దిగుబడులు తగ్గడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఒకే పంటపై ఆధారపడకుండా, ప్రధాన పంటతోపాటు అనుకూలమైన అంతర పంటలు, పప్పుధాన్యాలను సాగు చేయడం ద్వారా వాతావరణ ప్రతికూలతల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించుకోవచ్చని, పంటల కీలక దశల్లో నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకుని సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఈ క్షేత్ర పరిశీలనలో కీటక శాస్త్ర విభాగాధిపతి డా.ఎస్.ఆర్.కోటేశ్వర రావు, వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డా.కె.సుశీల, యడ్లపాడు మండల వ్యవసాయాధికారి ఏ.హరిప్రసాద్, విలేజ్ అసిస్టెంట్ గోపి, వినయ్, జ్యోత్స్న, పి.హెచ్.డి. విద్యార్థులు దివ్య, తన్విత, సోమి, సాయి ప్రసాద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి: ఎం ఆర్ పి ఎస్ డిమాండ్

- మాదిగలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ హెచ్చరిక



**నరసరావుపేట, ఆగస్టు 10 (మనసులో మాట)::**
ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన మరియు పెండింగ్‌లో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు స్వయం ఉపాధి పథకాల ప్రయోజనాలు అందించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గతంలో అమలు చేసిన స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం, రుణ సబ్సిడీ తదితర పథకాలపై ఆధారపడిన అనేక మంది ఎస్సీ యువత, పేద కుటుంబాలు ప్రస్తుతం ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా అర్హులైన లబ్ధిదారులు బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ కు తగిన బడ్జెట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల సబ్సిడీ మరియు ఆర్థిక సహాయాన్ని తక్షణమే మంజూరు చేయాలని కోరారు. అలాగే ఎస్సీ యువతకు స్వయం ఉపాధి కోసం కొత్త పథకాలను ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ పేదల ఆర్థిక అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల విడుదల కోసం ప్రజా ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు జమ్మలమూడి విజయ మాదిగ, ఎమ్మార్పీఎస్ యువసేన నాయకులు పాలెపోగు వరుణ్ మాదిగ, నరసరావుపేట మండల అధ్యక్షులు వేశపోగు తిమోతి మాదిగ, అల్లూరువారిపాలెం గ్రామ అధ్యక్షుడు పచ్చల లాజర్, వినుకొండ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకుడు పచ్చిగోళ్ళ సుధాకర్ మాదిగ, పాలపాడు ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు మన్నవ సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు దావల చంటి మాదిగ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎం.ఈ.ఓగా ఏసుబాబు బాధ్యతల స్వీకరణ



**చిలకలూరిపేట ఆగస్టు 10**
**మనసులోమాట**
మండల విద్యాశాఖ అధికారిగా (ఎం.ఈ.ఓ) ఏసుబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారికంగా చార్జ్ తీసుకుని విధుల్లో చేరారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడడం, ఉపాధ్యాయులకు అవసరమైన సహకారం అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని ఏసుబాబు తెలిపారు.అలాగే పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యా బోధన, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విద్యాశాఖ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారుల సహకారంతో ముందుకు సాగుతానని ఎం.ఈ.ఓ ఏసుబాబు తెలిపారు.

మనసులో మాట

## పల్నాడులో ముగిసిన 'ఫస్ట్ ఎయిడ్' శిక్షణ, ఆర్ఎంపీ, పీఎంపీలకు సర్టిఫికెట్ల ప్రదానం




- ప్రతి పల్లెకూ ప్రాథమిక వైద్యం.. మెదరమెట్ల రామశేషగిరిరావు సారథ్యంలో ముందంజలో రెడ్‌క్రాస్!

**నరసరావుపేట, ఆగస్టు 10 (మనసులో మాట)::** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపీ, పీఎంపీల పాత్ర అత్యంత కీలకమని, వారు అత్యవసర సమయాల్లో ఆపద్బాంధవులుగా నిలవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా చైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో, న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక 'సెయింట్ జాన్స్ అంబులెన్స్' సహకారంతో ఆర్ఎంపీ, పీఎంపీలకు నిర్వహించిన 'ఫస్ట్ ఎయిడ్ ప్రొఫెషనల్ ట్రైనింగ్' సోమవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణను సమర్థవంతంగా పూర్తి చేసుకున్న గ్రామీణ వైద్యులకు జిల్లా చైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు సమక్షంలో అధికారిక సర్టిఫికెట్లను అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో రామశేషగిరిరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన ప్రాజెక్టులు, ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాలు నిరంతరం వేగవంతం చేస్తామని తెలిపారు. సరైన సమయంలో అందించే ప్రథమ చికిత్స ఒక మనిషి ప్రాణాన్ని కాపాడుతుందని, గ్రామీణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ఆర్ఎంపీ, పీఎంపీలు ఈ సాంకేతిక మెళకువలను పాటించడం ద్వారా ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లాలోని ప్రతీ పల్లెకూ సురక్షితమైన ప్రాథమిక వైద్యాన్ని చేరువ చేయడమే తమ ఆశయమని ఆయన పేర్కొన్నారు.పల్నాడు జిల్లాలో రెడ్‌క్రాస్ సమాజ సేవలను సరికొత్త పుంతలు తొక్కిస్తూ, నిరుపేదలకు సాయపడటంలో రామశేషగిరిరావు చూపిస్తున్న క్రియాశీలక నాయకత్వం మరియు దూరదృష్టి పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ వైద్యులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణను చేరువ చేయడంలో ఆయన తీసుకున్న ప్రత్యేక చొరవను రెడ్‌క్రాస్ ప్రతినిధులు, సభ్యులు కొనియాడారు. ఈ మూడు రోజుల శిక్షణలో భాగంగా గుండెపోటు, తీవ్రమైన రక్తస్రావం, కాలిన గాయాలు, ఫిట్స్ వంటి అత్యవసర సమయాల్లో అనుసరించాల్సిన తక్షణ మార్గాలపై ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను సురక్షితంగా ఆసుపత్రికి తరలించే మార్గాలు, శ్వాస ఆగిపోయిన క్షణాల్లో సీపీఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టే ప్రయోగాత్మక మెళకువలను నిపుణులు ప్రత్యక్షంగాార్పించారు. అత్యుత్తమ శిక్షణ పొంది సర్టిఫికెట్లు అందుకున్న ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, రెడ్‌క్రాస్ సంస్థకు, దార్శనిక నాయకులు చైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు కి, సెయింట్ జాన్స్ అంబులెన్స్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు, నిపుణులు, వైద్య ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నరసరావుపేటలో భర్త కిరాతకం

- క్యాన్సర్ ఉన్న భార్యపై దిండుతో నొక్కి హత్యాయత్నం
- స్పందించిన జిల్లా ఎస్పీ, తక్షణ చర్యలకు ఆదేశం

**నరసరావుపేట ఆగస్టు 10 (మనసులో మాట)::** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న భార్యను వదిలించుకునేందుకు భర్త మరో మహిళ, ఆమె కుమారుడితో కలిసి హత్యకు యత్నించిన దారుణ సంఘటన పల్నాడు జిల్లా నరసరావుపేటలో వెలుగు చూసింది. బాధితురాలు నేడు పల్నాడు జిల్లా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ ని కలసి తనకు జరిగిన అన్యాయంపై నివేదిక సమర్పించగా, ఆయన తక్షణమే స్పందించి నిందితులపై కఠిన చర్యలకు ఆదేశించారు. పల్నాడు జిల్లా కేసానపల్లి శివారు లలితాదేవి కాలనీకి చెందిన కత్తి జ్యోతికి, చిరుమామిళ్ల గ్రామానికి చెందిన కత్తి చిన్నతో 27 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లలు (ఒక కుమార్తెకు వివాహం కాగా, ఇద్దరు కుమారులు ఉన్నారు, చిన్న కుమారుడు మానసికంగా ఎదుగుదల లేని దివ్యాంగుడు). గత 5 ఏళ్లుగా జ్యోతి క్యాన్సర్ మరియు గుండె జబ్బుతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆమె అనారోగ్యం పాలైన నాటి నుండి భర్త ఆమెను పట్టించుకోవడం మానేసి, కొండెబోగు రూతు అనే మరో మహిళతో సహజీవనం చేయడం ప్రారంభించాడు. జ్యోతి



వైద్య ఖర్చులకు గానీ, కనీసం తిండికి గానీ రూపాయి ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవాడు. విడాకులు ఇవ్వడం లేదన్న కక్షతో జూన్ 25న అర్ధరాత్రి 2:00 గంటల సమయంలో భర్త కత్తి చిన్న, రూతు మరియు ఆమె కుమారుడు కలిసి లలితా దేవి కాలనీలోని జ్యోతి ఇంటికి అక్రమంగా ప్రవేశించారు. రూతు కొడుకు జ్యోతి జుట్టు పట్టుకోగా, భర్త చిన్న ఆమె ముఖంపై దిండు వేసి ఊపిరాడకుండా చేసి హత్య చేయడానికి ప్రయత్నించాడు. జ్యోతి ఎలాగోలా తప్పించుకుని కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. దీంతో నిందితులు తాము వచ్చిన ఆటోను (AP 39TJ 4017) అక్కడే వదిలేసి పారిపోయారు. ఘటన జరిగిన వెంటనే జ్యోతి 100కి ఫోన్ చేయగా, పోలీసులు వచ్చి ఆటో ఫోటోలు తీసి వెళ్లారు. అదే రోజు నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, 40 రోజులు గడిచినా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రతిరోజూ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా అధికారులు "మాట్లాడతాం, చూస్తాం" అంటూ కాలయాపన చేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, కేసు వెనక్కి తీసుకోకపోతే జ్యోతిని, ఆమె దివ్యాంగుడైన కుమారుడిని చంపేస్తామని, కళ్లల్లో కారం కొట్టి పెన్షన్ నిలిపివేయిస్తామని నిందితులు తీవ్రంగా బెదిరిస్తున్నట్లు అదనపు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. బాధితురాలి దుస్థితిని, ఫిర్యాదులోని తీవ్రతను పరిగణించిన జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి నిందితులైన కత్తి చిన్న, కొండెబోగు రూతు మరియు ఆమె కుమారుడిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని నరసరావుపేట రూరల్ పోలీసులను ఆదేశించారు. బాధితురాలికి ఆమె కుమారుడికి తగిన ప్రాణ రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, బాధితురాలిని ఇన్ని రోజులు స్టేషన్ చుట్టూ తిప్పుకుంటూ నిర్లక్ష్యం వహించిన సంబంధిత పోలీసు అధికారులపై విచారణకు ఆదేశించారు. మహిళలు, దివ్యాంగులు మరియు తీవ్ర అనారోగ్యంతో ఉన్న బాధితులపై అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అదనపు ఎస్పీ తీవ్రంగా హెచ్చరించారు.

## గిరిజన ప్రజలఅభ్యున్నతికోసంప్రభుత్వాలు కృషి చేయాలి

- ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి.
- గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్



**నరసరావుపేట ఆగస్టు 10 మనసులోమాట** విద్య, ఆర్థిక అసమానతలు, అమాయకత్వం, సామాజిక స్పృహ లేకపోవడం గిరిజన గిరిజన ప్రజలు అభివృద్ధి చందలలేదని, వారి అభ్యున్నతి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని,1993 ఆగష్టు 9న అంతర్జాతీయ గిరిజన దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి గుర్తించి ప్రకటించటమైనదని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. యడ్లపాడు మండలం బోయపాలెం లోని గల ఉన్నవ గ్రామంలో గిరిజన కమిటీ హాల్ నందు గిరిజన దినోత్సవ కార్యక్రమం ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది.. ఈ నేపద్యంలోనే ఐక్యరాజ్యసమితి కొన్ని అంశాలను గుర్తించిందని స్వయం నిర్ణయామిక హక్కు,ప్రభుత్వ జాతీయ కార్యకలాపాలలో పాల్గోనే హక్కు,వివక్ష నుంచి స్వేచ్ఛ హక్కు,ఒక నిర్దిష్ట, విశిష్ట సమానంగా మనుగడ సాధించేందుకు,గిరిజనులకు అవకాశాలు సన్నగిల్లడం, విశిష్టత, విద్య, వైద్యం, సమాచారం, శ్రమ హక్కులు, అభివృద్ధి, ఇతర ఆర్థిక సాంఘీక హక్కులతు, భూమి, ఇతర వనరులపై హక్కులు, స్వంత వ్యవస్థలను నిర్వహించుకునే హక్కులను ఐక్యరాజ్యసమితి గుర్తించి తీర్మాణం చేయడంలో అన్ని దేశాల సంతకాలు పెట్టాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాలు నూతన ఆర్థిక విధానాల పేరుతో చేస్తున్న చట్టాలు ఎన్ని తెచ్చినా, శాసనాలు, ఎన్ని అమలు చేసినా గిరిజనులకు ఉన్న హక్కులు అమలు పరచటంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజిన ప్రజలు వారి.. వారి అవకాశాలను బట్టి కొంత మంది అడవులలో వ్యవసాయం చేసుకొంటున్నారు, మరికొంత మంది చిన్న.. చిన్న తండాలను, గుడాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. అతి తక్కువ మంది పట్టణాలల్లో నివాసాలుగా ఉంటున్నారు. ఈ విధంగా జీవన విధానంలో మార్పులు వస్తున్నప్పటికి మన గిరిజన సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడు కోవలసిన అవసరం, ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగములోని 5వ మరియు 6వ షెడ్యులలో గిరిజనులకు భూమిని సొంతం చేసుకునే హక్కు చట్టపరంగా పత్రాలు సైతం కల్పించినప్పటికీ, భూమి పై హక్కులను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. స్వయం పరిపాలన చేసుకునే అధికారం ఉన్నప్పటికి అదే విధంగా మౌళికమైన అంశాలపైన స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నప్పటికి స్వతంత్ర్యం వచ్చి ఏళ్ళు గడుస్తున్న, పార్లమెంటు, శాసన సభలను ఎలాంటి చర్చలు చేయకుండా అలాంటి విషయాలు గిరిజన ప్రజలకు తెలియకుండా పాలక వర్గాలు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు కుంభ నాగేశ్వరరావు, ఉయ్యాల బలరాం, వి. నాగేశ్వరావు, తోకల పాపారావు, హేమంత్ నాయక్, కళ్లెం శ్రీనివాసరావు, పాములు నాయక్ తో పాటు ఉన్నవ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ గ్రీవెన్స్ కు ఒక అర్జీ నమోదు

**రేపల్లె ఆగస్టు10మనసులోమాట**



ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ ఎం శ్రీనివాసరావుతెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ పాల్గొంటారని సమస్యలు ఉంటే గ్రీవెన్స్ లో వ్రాతపూర్వకంగా ఇచ్చి వాటి పరిష్కారించువలసినదిగా తెలియజేశారు ఈ సందర్భంగా రేపల్లెకు చెందిన షేక్ షఫీ ఉన్నిసి భర్త జిలాని ఇరువురు ఒకటేనని ధృవీకరణ పత్రం ఇవ్వాలని అర్జీ దాఖలు చేశారు అన్నారు విచారణ జరిపి సమస్యను పరిష్కరిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిబాబు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు



# విద్యుత్ శాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు

- **రూ.11.80 లక్షల అపరాధ రుసుము విధింపు**

**గుంటూరు, ఆగస్టు 10 (మనసులో మాట):**

గుంటూరు పరిధిలో విద్యుత్ శాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో విద్యుత్ అక్రమ వినియోగానికి సంబంధించిన 4069 సర్వీసులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 52 మంది వినియోగదారులు అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించి, వారికి మొత్తం రూ.11.80 లక్షల అపరాధ రుసుము విధించినట్లు అధికారులు వెల్లడించారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ఆధ్వర్యంలో గుంటూరు, పట్టాభిపురం, బాలాజీ నగర్, సుద్దపల్లి తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. మొత్తం 52 మంది అభియోగదారులు, 156 మంది సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.


**తనిఖీల్లో:**

అనుమతించిన కేటగిరీ కంటే ఇతర కేటగిరీలో విద్యుత్ వాడకానికి సంబంధించి ఒకరికి రూ.0.08 లక్షలు అపరాధ రుసుము విధించారు. అనుమతించిన లోడ్ కంటే అధికంగా విద్యుత్ వినియోగించిన 243 మందికి రూ.11.72 లక్షలు అపరాధ రుసుముగా విధించారు. విద్యుత్ చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యుత్ వినియోగించే వారిపై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ మీటర్లకు సంబంధించిన నిబంధనలు, లోడ్ వివరాలు సక్రమంగా పాటించాలని సూచించారు. విద్యుత్ చోరీ లేదా అక్రమ వినియోగంపై సమాచారం ఉంటే 9440812263, 9440812361 నంబర్లకు ఫోన్ చేయవచ్చని, లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని అధికారులు తెలిపారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

# 'వెల్ఫేర్' టోకరా

(మొదటిపేజీ తరువాయి)

అనువైన లే అవుట్, 100% క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్, వాచ్ మెన్ పర్యవేక్షణ, పార్క్ అభివృద్ధి అంటూ ప్రచారాన్ని హోరెత్తించి "వెల్ఫేర్ టౌన్ షిప్ నాయుడుపేట" పేరుతో "వెల్ఫేర్" గ్రూపు ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్ ఏర్పాటు చేసిన వెంచర్ లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ లే అవుట్ తీరు తెన్నులను ఒకసారి పరిశీలిస్తే అనేక అవకతవకలు సుస్పష్టం అవుతున్నాయి. నెల్లూరు జిల్లా నాయుడుపేట మండలం తుమ్మూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 31పి, 33పి, 34పి, 35పి, 36పిలలో సుమారు 20ఎకరాలలో వెల్ఫేర్ టౌన్ షిప్ ఏర్పాటు చేశారు. ఈ లే అవుట్ కు ఒకవైపు చెన్నై కోల్ కత్తా జాతీయరహదారి, వేరొక వైపు రైల్వే ట్రాక్, మరోవైపు సాగునీటి అవసరాలకు ఉపయోగించే చెరువు ఉన్నాయి. ఈ లే అవుట్ వేసే ముందు ఖచ్చితంగా ఎన్.హెచ్. అథారిటీ నుండి అనుమతి తీసుకోవాలి. మూడు వైపులా బఫర్ జోన్స్ విడిచిపెట్టాలి. డిటిసిపి అనుమతి పొందకుండా లే అవుట్ వేశారు. బ్రోచర్లో పేర్కొన్న విధంగా లే అవుట్ లో ఎటువంటి అభివృద్ధి పనులూ చేపట్టలేదు. కనీసం రోడ్లు, కాలువలు కూడా ఏర్పాటు చేయలేదు. ఈ లే అవుట్ లో ప్లాట్లకు కూడా అసంబద్ధమైన ధరలు నిర్ణయించి, ఏజెంట్లకు బలవంతాన అంటగడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వెంచర్లో ప్లాట్లు తీసుకున్నవారు వాటిని ఉంచుకోలేక, అమ్ముకోలేక అగచాట్లుకు గురవుతున్నారు. ఎటువంటి అభివృద్ధికీ నోచుకోని ఆ ప్లాట్లు మాకొద్దని ఖాతాదారులు ఏజెంట్ల మొఖానే చెప్పేస్తుండటం, యాజమాన్యం కట్టిన డబ్బులు ఇవ్వలేమని ప్లాట్లు తీసుకోవాలని ఒత్తిడి చేస్తుండటం వల్ల ఏజెంట్ల పరిస్థితి "అడకత్తెరలో పడ్డ పోకచెక్కలా" తయారైందని లబోదిబోమంటున్నారు. బయట వ్యక్తులకు ప్లాట్లు అమ్ముకునేందుకు ఏజెంట్లు ప్రయత్నిస్తున్నా అవి సగం ధరకు కూడా అమ్ముడుపోక పోతుండటంతో ఏజెంట్లు అయోమయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ లేఅవుట్ పై తక్షణమే రెరా, నుడా, ప్రభుత్వం దర్యాప్తు నిర్వహించాలని, తమకు న్యాయం చేయాలని ఏజెంట్లు, ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.




# ఇంద్రకీలాద్రి పై రెండు రోజుల్లో ముగినున్న ఆషాడం సారె సమర్పణ

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 10 (మనసులో మాట)**

ఆగస్టు 12తో ముగియనున్న ఆషాఢ సారె సమర్పణలు భక్తులు ఈ చివరి 2 రోజులు సద్వినియోగం చేసుకోవాలని దేవస్థానం వారు విజ్ఞప్తి.

అమ్మవారికి ఆషాఢ మాస సారె సమర్పించే వార్షిక ఉత్సవాలు ఈ బుధవారం, ఆగస్టు 12, 2026 అమావాస్య నాటితో ముగియనున్నాయి. ఇంద్రకీలాద్రి పై వేంచేసియున్న కనకదుర్గమ్మ అమ్మవారికి సాంప్రదాయ పద్ధతిలో సారె, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించాలనుకునే భక్తులకు ఇక చివరి 2 రోజులు మాత్రమే సమయం ఉంది. భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం వారు జారీ చేసిన ముఖ్యమైన సూచనలు



**భక్తులకు ముఖ్య నిబంధనలు**

తప్పనిసరి రిజిస్ట్రేషన్ సారె సమర్పించే భక్తులు ముందుగా కనకదుర్గ నగర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో తమ పేర్లను నమోదు చేసుకుని, అథరైజేషన్ సర్ట పొందవలెను.

ప్రత్యేక క్యూ లైన్: సారె తీసుకువచ్చే భక్తుల కోసం ఆలయ అధికారులు రూ. 100 భవానీ అనుగ్రహ దర్శన క్యూ లైన్ ను ప్రత్యేకంగా కేటాయించారు.

నిషేధిత వస్తువులు: మొబైల్ ఫోన్లు, కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, లగేజీ బ్యాగులు మరియు పాదరక్షలను క్యూ లైన్లలోనికి అనుమతించరు. భక్తులు తమ నిషేధిత వస్తువులను, చెప్పులను కొండపైకి వెళ్ళే ముందే కనకదుర్గ నగర్ వద్ద ఉన్న ఉచిత ఆలయ డిపాజిట్ కౌంటర్లలో భద్రపరుచుకోవాలి. అమ్మవారికి ఆలయ మర్యాదలతో సారె సమర్పించిన అనంతరం, భక్తులకు మహా మండపం ఆరో అంతస్తులో సారే సమర్పణ ఆశీర్వచనం జరుగుతుంది. ప్రతిరోజూ తెల్లవారుజామున 4:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు సర్వదర్శనాలు కొనసాగుతాయి. చివరి రోజుల్లో భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి క్యూ లైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఉండేందుకు భక్తులు తెల్లవారుజామున 5:00 నుండి 6:00 గంటల లోపే కొండ దిగువకు చేరుకోవాలని దేవస్థానం కార్యనిర్ధ నిర్వహణ అధికారి సూచించడమైనది.